నవతెలంగాణ
www.navatelangana.com
సమగ్ర తెలుగు దినపత్రిక



జాతీయ ఇంజినీర్స్ డే



మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి ప్రత్యేక అనుబంధం ఆదివారం | 15 సెప్టెంబర్ | 2024 | నిజామాబాద్-కామారెడ్డి

ఇంజనీర్లు.. దేశ నిర్మాతలు

- నేడు ప్రముఖ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి
- జిల్లాలో ఇంజనీరింగ్ ప్రతిభతో పలు కట్టడాలు
- నేటికీ చెక్కుచెదరని వైనం

నవతెలంగాణ-నిజామాబాద్

మానవ ప్రగతి ప్రస్థానంలో ఇంజినీరింగ్ రంగానికి చాలా ప్రాధాన్యం ఉంది. ప్రాజెక్టులు, డ్యామ్‌లు, రైల్వే వంతెనలు, సొరంగ మార్గాలు, రహదారులు ఇలా పలు నిర్మాణాలను ఇంజినీరింగ్ నిపుణులు తమ అసాధారణ ప్రతిభతో సాధించగలిగారు. ఇంజనీరింగ్ ప్రతిభలో ప్రపంచ ఖ్యాతి గడించిన, భారత జాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ మోక్ష గుండం విశ్వేశ్వరయ్య ముందుంటారు. తన అసాధారణ ప్రతిభతో దేశంలో ఎన్నో నిర్మాణాలకు ప్రాణం పోశారు. ఇంజినీర్‌గా తన ఖ్యాతిని నలుదిశలా చాటారు. ఈ రంగంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించి, ప్రపంచ ప్రఖ్యాత నిర్మాణాలను ఆవిష్కరించారు. అందువల్లే మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి (సెప్టెంబరు 15)ని దేశవ్యాప్తంగా 'ఇంజినీర్స్ డే' గా జరుపుకుంటారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోనూ ఇంజనీరింగ్ ప్రతిభతో నిర్మించిన పలు ప్రాజెక్టులు, నిర్మాణాలు నేటికీ చెక్కుచెదరలేదు.

భారతజాతి గర్వించదగ్గ మోక్షగుండం విశ్వేశ్వర్య 1861వ సంవత్సరం సెప్టెంబర్ 15వ తేదీన కర్నాటకలోని చిక్ బళ్లాపూర్ లోని ముద్దెనహళ్లి అనే చిన్న గ్రామంలో జన్మించారు. మిగతా 3లో..



ఇంజనీర్లది సామాజిక బాధ్యత

- ఆ విధంగా విధులు నిర్వర్తించినప్పుడే సంతృప్తి 4లో..
- నైపుణ్యం జోడించి కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టడమే విశ్వేశ్వరయ్యకు అర్పించే నివాళి
- ఎస్సారెస్పీ జల విద్యుత్ కేంద్రం(జెన్‌కో) సీఈ రమేశ్‌బాబు



సీఈ రమేశ్‌బాబు

చెక్కుచెదరని నిర్మాణాలు

- ఉత్తర తెలంగాణ జిల్లాల కల్పతరువు శ్రీరాంసాగర్
- నేడు ఇంజనీర్స్ డే
- ఇంజనీరింగ్ పితామహుడు విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా

ఉత్తర తెలంగాణ జిల్లాల కల్పతరువు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణం ఆనాటి ఇంజనీర్ల నైపుణ్యానికి ప్రత్యేకంగా నిలుస్తుంది. జిల్లాలోని బాల్కొండ నియోజకవర్గంలోని మెండోరా మండలంలోని పోచంపాడు వద్ద శ్రీరాంసాగర్ ప్రాజెక్టు 1963 జులైలో ప్రారంభమై 1983లో పూర్తయింది. 20 ఏళ్ల ఇంజనీర్ల కృషికి ఫలితం ఈ ప్రాజెక్టు నిర్మాణం. ఉమ్మడి జిల్లాలోనే వరప్రదాయనిగా పేరుగాంచిన నిజాంసాగర్ ప్రాజెక్టు కు పునాది రాయి పడి గత సంవత్సరానికి వందేళ్లు పూర్తి అయ్యాయి. ఇప్పటికి చెక్కుచెదరకుండా నిలిచిన నిర్మాణం అప్పటి ఇంజనీరింగ్ నైపుణ్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. సెప్టెంబర్ 15న ఆదివారం మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని ఇంజనీర్స్ దినోత్సవంగా జరుపుకుం టారు. ఈ సందర్భంగా నవ తెలంగాణ ప్రత్యేక కథనం..

నవతెలంగాణ-ఆర్మూర్



ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టు

నిజాంసాగర్ ప్రాజెక్టు

దివంగత మాజీ ప్రధాని జవహర్‌లాల్ శంకుస్థాపన

జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గత జులై 26 తేదీ నాటికి 61 వసంతాలు పూర్తి చేసుకుంది. 1963 జూలై 26న అప్పటి భారత ప్రధాని దివంగత జవహర్‌లాల్ నెహ్రూ శంకుస్థాపన చేశారు. నిజాం సర్కార్ హయాంలో 1949 మధ్యకాలంలో ప్రాజెక్టులకు రూపకల్పన చేశారు. నిజాంసర్కార్ పతనం కావడంతో పథకం అటకెక్కగా 1963 మార్చిలో అప్పటి కేంద్ర జలవనరుల శాఖ మంత్రి పోచంపాడులో ప్రాజెక్ట్ నిర్మిస్తున్నట్లు ప్రకటన చేశారు.

ఎస్సారెస్పీ నిర్మాణంలో ప్రత్యేకతలు...

ఎస్సారెస్పీకి మూడు ప్రయోజనాలు ఆశించి నిర్మించారు. 18 లక్షల ఎకరాలకు సాగునీరు, 36 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి, చేపల పెంపకంఅనే అంశాలపై 112 టీఎంసీల నీటి సామర్థ్యంతో,1,091 అడుగుల నీటిమట్టంతో, 175 చదరపు మైళ్ళ విస్తీర్ణంతో ప్రాజెక్టును నిర్మించారు. గోదావరి జన్మస్థానానికి 326 మైళ్ళ దూరంలో సముద్ర మట్టానికి 980 అడుగుల ఎత్తులో జాతీయ రహదారి 44 పైన ఉన్న సోన్ వంతెన ఎగువ భాగం మూడు మైళ్ల దూరంలో అదిలాబాద్, నిజామాబాద్ సరిహద్దు ప్రాంతాల్లో నిర్మించారు. వరద నీరు తాకిడిని తట్టుకునే సువిశాలమైన బండరాయిని ఎంచుకొని 140 అడుగుల ఎత్తుతో, 3,143 అడుగుల పొడవు రాతి కట్టడం, 125 అడుగుల ఎత్తుతో, 44,750 అడుగుల మట్టి కట్టడంతో డ్యామును నిర్మించారు. 16 లక్షల క్యూసెక్కుల వరదని తట్టుకునేలా ప్రాజెక్టు డ్యాంను ఆనాటి ఇంజనీర్లు డిజైన్ చేశారు. 50 అడుగుల వెడల్పు 33 అడుగుల ఎత్తుతో మొత్తం 42 వరద గేట్లను నిర్మించారు. ప్రాజెక్టు నుంచి పూడిక పోయేందుకు ఆరు రివర్స్ స్లూయిస్ గేట్లు నిర్మించారు. ఇలా ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పూర్తి చేశారు.

డంగు సున్నం ,బండరాళ్లతో...

శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ నిర్మాణంలో అధికంగా డంగు సున్నం బండరాలను వినియోగించినట్లు ఇంజనీర్లు చెబుతారు. ఎస్సారెస్పీ డ్యాం కాకుండా కుడి ఎడమల 14 కిలోమీటర్ల మేర ఆనకట్ట నిర్మించారు. ఆనకట్టకు రివీట్ మెంట్ నిర్మాణం కోసం పెద్దపెద్ద బండరాళ్లను వినియోగించారు యంత్రాల కంటే కూలీల ఆధ్వర్యంలో అధికంగా పనులు చేపట్టారు.



మరింత అభివృద్ధి...

జై శ్రీధర్, ఏడిఈ, ఆర్మూర్

ప్రాజెక్టుల నిర్మాణాలలో ఇంజనీర్ల పాత్ర ఎంతో అద్భుతం. రహదారులు, విద్యుత్ తదితర వాటిలో సైతం ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో చెరువులు, వాగులు ఉన్న ప్రాంతాలు మట్టితో జారుతుంటాయి. గణేష్ ప్రతిమలను చెరువులలో దించుతున్న సమయంలో అందరూ నెమ్మదిగా వెళుతూ నిమజ్జనం చేయాలి. ఇంజనీర్స్ డే సందర్భంగా ఇంజనీర్లు అందరికీ శుభాకాంక్షలు..

తెలంగాణ పురోగతిలో ప్రధాన భూమిక ఇంజనీర్లే..

డీకేఆర్ కన్సల్టెంట్స్ అధినేత డీ.కే .రాజేష్



తెలంగాణ పురోగతిలో ప్రధాన భూమిక పోషిస్తున్నది ఇంజనీర్లే. నేడు పెద్దపెద్ద ప్రాజెక్టులు, భారీ అంతస్తుల భవనాల నిర్మాణాలు, విశాలమైన రహదారులు వేయాలన్న ఇంజనీర్ల ప్రతిభ నైపుణ్యమే కీలకం. అధునాతన నిర్మాణాలలో డీకే ఆర్ కన్సల్టెంట్ ముందుంటుంది. ఇంజనీర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు.

ఇంజనీర్ల పాత్ర అద్భుతం.....

హరిచంద్ నాయక్, డీఈ, ఆర్మూర్



శాస్త్ర సాంకేతిక రంగాల్లో అత్యధిక మార్పులకు అనుగుణంగా విభిన్న రంగాలలో అభివృద్ధి చెందడా నికి ఇంజనీర్లు మూల కర్తలు. జిల్లాకు చెందిన ప్రజాప్రతి నిధులు, సంబంధిత అధికా రుల నిర్విరామ కృషితో అభివృద్ధి పనులు నిర్వహి స్తున్నాం. ప్రస్తుత గణేష్ నవరాత్రి ఉత్సవాలలో విద్యుత్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. నిమ్మిజ్జన సందర్భంగా వాహనాలలో ఉంచిన గణేష్ విగ్రహాలు విద్యుత్ వైర్లకు తగలకుండా జాగ్రత్తలు పాటించాలి.

ఇంజనీరింగ్ పితామహుడు విశ్వేశ్వరయ్య

- ఎస్సారెస్పీ ఈఈ చక్రపాణి



నవతెలంగాణ-మెండోర

ఇంజనీరింగ్ అంటే ఏ రంగంలోనైనా ఎటువంటి పరిస్థితుల్లోనైనా పునాది వేసేవాడు. అందులో మోక్షగుండం విశ్వేశ్వరయ్య చాలా మేధావి ఒక్కమాటలో చెప్పుకోవాలంటే మోక్షగుండం విశ్వేశ్వరయ్య అంటే ఇంజనీరింగ్ పితామహుడు. (ఎన్‌సైక్లోపీడియా) అని పిలవవచ్చు. ఎందుకంటే ఆయన అన్ని రంగాల్లో ఆరితేరిన పరిజ్ఞానం కలిగినవాడు. ఆయన ఒక సారి రైలులో ప్రయాణం చేస్తున్న సమయంలో ఒక దగ్గర రైలు పట్టాలు జయింట్ ఊడిపోయి డ్యామేజ్ అయ్యాయి. ఆయన రైలులో నుండి ఆ రైలు పట్టాల సౌండ్(ధ్వని) ద్వార రైలు పట్టాలు విరిగిపోయాయన్న ప్రమాదాన్ని పసిగట్టి రైలును ఆపేసి ప్రజల ప్రాణాలు కాపాడారు. అది నిజమా అని వెళ్లి చూడగా నిజంగానే పట్టాలు ఊడిపోయి ఉన్నాయి. అంతటి పరిజ్ఞానం కలిగినవాడు విశ్వేశ్వరయ్య. ఇలాంటివి చాలా సార్లు ప్రమాదాలు పసిగట్టి ప్రజల ప్రాణాలు రక్షించారు. ఆయన ఎంత పరిజ్ఞానం కలిగి ఉన్నా ఇంకా విద్యను అభ్యసించే విద్యార్థి వలే సమాజంలో మెదులుకుంటూ స్ఫూర్తిదాయకంగా నివసించేవాడు. ఆయన పరిజ్ఞానం కానీ కట్టడాలు కానీ ఇంజనీరింగ్‌లకే కాదు. ఆయన జీవిత చరిత్రను స్ఫూర్తిగా తీసుకుంటే ఎంతటిదైనా సాధించవచ్చు. మన రాష్ట్రం కానీ దేశం కానీ అభివృద్ధి చెందాలంటే పారిశ్రామికంగా కూడా అభివృద్ధి చెందాలి. ఆయన ఆవైపు కూడా ఆరితేరినవాడు. ఆయన ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌కే కాదు నేటి యువతకు కూడా ఇప్పటికే కాదు ఎప్పటికైనా ఆదర్శంగా తీసుకోవచ్చు. ఎందుకంటే ఇప్పుడు కంప్యూటర్ టెక్నాలజీ వచ్చింది కానీ అప్పుడు ఎటువంటి కంప్యూటర్ టెక్నాలజీ లేకుండానే ఆయన చాలా పరిజ్ఞానం కలిగినవాడు. ఆయనలో ఉన్న కమిట్మెంట్ చాల కీలకం అని చెప్పుకోవచ్చు. ఏ రంగంలోనైనా పునాది వేసేది ఇంజనీరింగే పునాది బలంగా ఉంటే పైన ఉన్న కట్టడం బలంగా ఉంటుంది. పునాది బలంగా లేకపోతే కట్టడం బలంగా ఉండదు. ఉదాహరణ కు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణం తీసుకోవచ్చు. 60 సంవత్సరాలు దాటినా ఇంకా చెక్కు చెదరకుండా ఉంది. అప్పటి ఇంజనీర్లు బలమైన పునాది వేయడం వల్లనే ఇప్పుడు వారిని ఆదర్శంగా తీసుకొని వారు వేసిన పునాదులపైన నిలబడి ఒక ఇంజనీరింగ్ అనే పాత్రను పోషిస్తూ విదులు నిర్వహించగలుగుతున్నాం. అప్పటి ఇంజనీర్ లు దేశానికి పట్టుకొమ్మలు అనవచ్చు. ఎందుకంటే ఒక ఇంజనీరింగే దేశ అభివృద్ధికి పాటుపడుతారు. ఎటువంటి పరిస్థితులలో అయినా ప్రజల మేలు కోరి ఒక్క ఇంజనీర్ మాత్రమే విధులు నిర్వహిస్తారు. ఒక ప్రాజెక్టు కట్టాలన్నా రోడ్డు లేని ప్రదేశాలలో సర్వేలు నిర్వహించి నూతనమైన ఆలోచనలతో ప్రాజెక్టులు నిర్మించవలసి ఉంటుంది.

ఇంజనీర్ అంటేనే నూతన అభివృద్ధి

- ఎస్సారెస్పీ ఎస్ఈ జి.శ్రీనివాస్



నవతెలంగాణ-మెండోర

నూతన విదానాన్ని కనుక్కొనేవాడే ఇంజనీర్. నూతన అభివృద్ధికి మార్గం వేసేవాడు ఇంజ నీరింగ్. రాష్ట్రం గాని దేశం గాని అభివృద్ధి చెందడానికి ఇంజ నీరింగ్ పాత్రయే కీలకమైందని ఎస్సారెస్పీ ఎస్ఈ జి.శ్రీనివాస్ అన్నారు. ఏ రంగంలోనైనా నూతన విధానాన్ని కనుక్కోవాలంటే కేవలం ఇంజనీరింగ్ పాత్రనే కీలకం. ఇంజనీరింగ్ అనేవారు నూతన పరిజ్ఞానంతో ముందుకు అడుగులు వేస్తూ ఎటువంటి ప్రమాదాలు, ఆటంకాలు జరుగకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తపడుతూ వారికి ఉన్నటువంటి అనుభవంతో నూతన పునాదులు వేస్తూ జరుగబోవు ప్రమాదాలను అరికడుతూ ప్రజలను, సహజ వనరులను కాపాడుతాడు. ఒకవేళ ఇంజనీర్ చెప్పిన మాటలు వినకుండా ఉంటే అప్పటి సమయంలో కాకున్నా భవిష్యత్తులో ఆ స్థలంలో ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదు. ఉదాహరణకు తీసుకుంటే ఇటీవల కాలంలో అధిక వర్షపాతం నమోదు కావడంతో తెలంగాణలో ఖమ్మం, ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడలో సంభవించిన ముంపులు తీసుకోవచ్చు. ఎందుకంటే చెరువులు, నదుల ప్రాంతాలను ఆక్రమించుకుంటూ ప్రకృతికి విరుద్ధంగా సృజనాత్మక నిర్మాణాలు , మానవ కట్టడాలు నిర్మించడం వల్లనే వరద ఒత్తిడి ఎక్కువయ్యి ముంపునకు గురయ్యి ప్రకృతి వైపరీత్యాలకు గురి కావలసి ఉంటుంది.

పుడమేరులో చూసినట్లయితే నూతన టెక్నాలజీతో బ్రిడ్జ్ ఫిల్లింగ్ చేస్తు చిన్న రాళ్ళను ఒక యూనిట్ గా చేస్తూ జాలీలు కడుతున్నారు. దానిని గేబియన్స్ టెక్నాలజీ అంటారు. ఓన్లీ మట్టితో కాకుండా చిన్న చిన్న రాళ్ళతో జాలిలో పెట్టి దాన్ని బ్రిడ్జ్ మధ్యలో వేసుకుంటూ దానికి సపోర్ట్ మట్టిని నింపుతున్నారు. అలా చేయడం వల్ల కట్ట బలంగా ఉంటుంది. ఇలా నూతన ఐడియా (టెక్నాలజీ)లతో పనిచేసే వాడు ఇంజనీర్. ఇరిగేషన్ ఈపార్ట్మెంట్‌లో చూసినట్లయితే మనం కూర్చున్న దగ్గర నుండే గేట్లు ఆపరేట్ చేయడం, వరద ఇన్‌ఫ్లో ఎంత వస్తుంది చూసుకుంటున్నాం. భవిష్యత్తులో కూర్చున్న దగ్గర నుండే గేట్లు ఆపరేటింగ్ చేయడం లాంటి నూతన టెక్నాలజీ వస్తుంది. ఇలా నూతన ఆలోచనతో ప్రమాదాల బారినుండి తప్పించే విధంగా టెక్నాలజీ డెవలప్ ఒక ఇంజనీర్ ద్వారా మాత్రమే స్యాధ్యం. ఇలా చూసుకుంటూ పోతే ఏ రంగంలోనైనా సరే ఇంజనీర్ పాత్ర కీలకమైనది. ఇంజనీరే ఆ పాత్ర పోషించాలి. ప్రజలు క్షేమంగా ఉండాలని కోరుకునేవాడు మొదటిగా ఇంజనీరే. నిస్వార్ధంగా విధులు నిర్వహించేవారు కేవలం ఇంజనీర్లు మాత్రమే అని చెప్పుకోవచ్చు.

లక్షా 30వేల ఎకరాలకు..

ఉమ్మడి జిల్లా వర ప్రదాయిని నిజాంసాగర్

- ప్రాజెక్టు నిర్మాణంలో ఇంజనీర్ల కృషి అమోఘం
- 'నవాబ్ ఆలీ నవాజ్ జంగ్ బహదూర్' ప్రాజెక్టు ప్రధాన ఇంజనీర్
- 1975లో ప్రాజెక్ట్ రీ మోడలింగ్.. ఎత్తు పెంపు

అన్నదాతలకు అండగా ఉండి లక్షల ఎకరాలకు నీరు అందిస్తుంది నిజాంసాగర్ ప్రాజెక్ట్. ఈ ప్రాజెక్టును కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట గ్రామం వద్ద మంజీరా నదిపై నిర్మించారు. నిజాంపాలనలో కట్టించినందుకు గానూ ఈ ప్రాజెక్టును నిజాంసాగర్‌గా నామకరణం చేశారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు 145 కిలోమీటర్ల దూరంలో, జిల్లా కేంద్రానికి 72 కిలోమీటర్ల దూరంలో ఈ ప్రాజెక్టు ఉంది. ఆదివారం ఇంజనీర్స్ డే ను పురస్కరించుకుని నిజాంసాగర్ ప్రాజెక్టుపై నవతెలంగాణ ప్రత్యేక కథనం.

నవతెలంగాణ-నిజాంసాగర్

అప్పటి నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ నేతృత్వంలో 1923లో ప్రారంభమై, నవాబ్ ఆలీ నవాజంగ్ బహదూర్ పర్యవేక్షణలో 1931లో నిర్మాణం పూర్తయింది. మూడు కిలోమీటర్ల పొడవు, 14 అడుగుల వెడల్పుతో ఆనకట్ట నిర్మించారు. మంజీర నది వద్ద సింగూరు మిగులు జలాలను ఆధారంగా చేసుకుని ప్రాజెక్టుకు అంకురార్పణ చేశారు.



ఆహ్లాదకరంగా నిజాంసాగర్ ప్రాజెక్టు పరిసరాలు

1931లో పూర్తి అయి అప్పటినుంచే అందుబాటులోకి వచ్చింది. అప్పటి నిజాం ప్రభుత్వం దీనిని నిర్మించింది. ఈ ప్రాజెక్టు నిర్మించే సమయంలో దేశంలోనే అత్యధికంగా సాగునీరు అందించే ప్రాజెక్టుగా నిలిచింది. ప్రాజెక్టు నిర్మించే సమయంలో 40 ముంపు గ్రామాలను ఆనాటి ప్రభుత్వం ఖాళీ చేయించింది. నిజాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి నవాబ్ ఆలీ నవాజ్ జంగ్ బహదూర్ ప్రాజెక్టుకు ప్రధాన ఇంజనీర్. ఈ ప్రాజెక్టుని మంజీర నదిపైన నిర్మించారు. ప్రాజెక్ట్ నిర్మాణానికి ఇంజనీర్ల కృషి ఎంతో నిదర్శనం. ఈ ప్రాజెక్టుకు వరద నీరు కర్ణాటక, మహారాష్ట్ర నుంచి వస్తుంది. ఈ ప్రాజెక్టును పూర్తిగా గ్రానైట్ రాయి, సూర్ఖి మెర్బార్, డంకు సున్నంతో నిర్మించారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చాక ప్రాజెక్టు సామర్థ్యం 29 టీఎంసీల వరకు ఉండేది.

1975 వరకు ప్రాజెక్టు పూడికతో నిండి ప్రాజెక్ట్ సామర్థ్యం 11 టీఎంసీల వరకు పడిపోయింది. 1975లో ప్రాజెక్ట్ రీ మోడలింగ్ చేసి ప్రాజెక్ట్ 1400 అడుగుల నుంచి 1405 అడుగుల వరకు ఎత్తుని పెంచారు. ప్రస్తుతం ప్రాజెక్టు సామర్థ్యం 17.80 టీఎంసీల వరకు ఉంది. దీనిపైన ఉన్న సింగూరు ప్రాజెక్ట్ నిర్మించకముందు నిజాంసాగర్ ప్రాజెక్ట్ రెండు లక్షల 75 వేల ఎకరాల వరకు సాగు నీరును ఈ ప్రాజెక్టు అందించేది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు లక్ష 30 వేల ఎకరాల వరకు నీరుని అలీసాగర్ వరకు అందిస్తుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 326 గ్రామాలు లబ్ధి పొందుతున్నాయి. ప్రాజెక్ట్ ప్రధాన కాలువ పొడవు 155 కిలోమీటర్లు. ఈ కాల్వ ద్వారా 3400 క్యూసెక్కుల నీరుని సాగుకు వదులుతారు. ఈ ప్రాజెక్టు ద్వారా 10 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తుంది. ఈ విద్యుత్‌ను ప్రధాన కాలువ ద్వారా సాగుకు నీరును వదిలినప్పుడు ఈ విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. పంపిణీ కాలువలు 82, ఉపకాల్వలు 283 ఉన్నాయి. వీటి ద్వారా ఆయకట్టు చివరి రైతు వరకు ఈ ప్రాజెక్టు నీరు అందిస్తుంది. ప్రాజెక్టుకు మొత్తం 48 వరద గేట్లు కలవు. ప్రాజెక్టుపై ఆధారపడి రైతులు ఆనందంగా పంటలు పండించుకుంటున్నారు. దానితోపాటు ప్రాజెక్టులో చేపల పెంపకం ద్వారా మత్స్యకారులు చాలామంది ఆధారపడి జీవన ఉపాధి పొందుతున్నారు.

ఇంజనీర్లు.. దేశ నిర్మాతలు

-మొదటిపేజీ తరువాయి

ఆయన పూర్వీకులు ప్రకాశం జిల్లా బెస్తవారిపేట మండలం మోక్షగుండం గ్రామానికి చెందినవారు. విశ్వేశ్వరయ్య తండ్రి స్కూల్ టీచర్. కానీ 12 ఏళ్ల వయస్సులోనే తండ్రిని కోల్పోయిన విశ్వేశ్వరయ్య.. ఆ దు:ఖాన్ని దిగమింగుతూనే విద్యాభ్యాసం కొనసాగించారు. పుణేలోని కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నుంచి సివిల్ ఇంజినీర్ పట్టా పొందారు. అనంతరం బొంబాయి రాష్ట్ర ప్రభుత్వంలో పబ్లిక్ వర్క్స్ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా ఉద్యోగం సంపాదించారు. ఏడాది వ్యవధిలోనే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా నియమితులయ్యారు. విశ్వేశ్వ రయ్య పనితీరు అద్భుతంగా ఉండటంతో.. సుక్కూర్ బ్యారేజ్ నిర్మాణానికి ఇంజనీర్‌గా నియమితులయ్యారు. 1909లో మైసూర్ ప్రభుత్వం విశ్వేశ్వరయ్యను చీఫ్ ఇంజనీర్‌గా నియమించింది. మైసూర్ సమీపంలో నిర్మించిన కృష్ణరాజ సాగర్ ఆనకట్టకు ఆయనే చీఫ్ ఇంజినీర్‌గా వ్యవహరించారు. తర్వాత బొంబాయిలోనే కొన్నాళ్లు పనిచేసి అనంతరం ఇండియన్ ఇరిగేషన్ కమిషన్‌లో చేరారు. అప్పుడే భారతదేశానికి ఓ మేధావి గురించి తెలిసింది. 20వ శతాబ్దంలో దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. జలాశయాల నిర్మాతగా, ఆర్థికవేత్తగా శాశ్వత కీర్తిని గడించారు. ఇంజినీర్‌గా జీవితాన్ని ప్రారంభించిన డాక్టర్ విశ్వేశ్వరయ్య దేశాభివృద్ధికి దోహదం చేసే అనేక నీటి ప్రాజెక్టులకు రూపకల్పన చేశారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో పలు ప్రాజెక్టులు చేపట్టారు. హైదరాబాద్, ముంబయి నగరాలకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ రూపకల్పన, విశాఖపట్నం పోర్ట్ ఏర్పాటులో ఆయన అందించిన సేవలు చిరస్మరణీయంగా నిలిచాయి.

1900ల్లో మూసీ నదికి వచ్చిన వరదల కారణంగా హైదరాబాద్ నగరం అతలాకుతలం అయ్యేది. మూసీ వరదల నుంచి భాగ్యనగరాన్ని రక్షించే బాధ్యతలను నిజాం నవాబు మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు అప్పగించారు. విశ్వేశ్వరయ్య ఆలోచనల ప్రకారమే.. మూసీపై ఎగువన రిజర్వాయర్లు నిర్మించారు. జలాశయాల నిర్మాణంతో భాగ్యనగరికి వరద ముప్పు తప్పింది. హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ రిజర్వాయర్‌లు ప్రస్తుతం హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయి. నిజాం నవాబు విన్నపం మేరకు హైదరాబాద్‌కు మురుగునీటి పారుదల వ్యవస్థను ఆయనే రూపొందించారు. ఇంజినీర్‌గా, మైసూర్ దివాన్‌గా మోక్షగుండం విశ్వేశ్వరయ్య చేసిన సేవలకు గుర్తుగా భారత ప్రభుత్వం 1955లో ఆయనకు భారతరత్న పురస్కారాన్ని అందజేసింది.

ఇంజనీర్ పనితీరుకు ఆదర్శం..

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఇంజనీర్ల అసాధారణ ప్రతిభకు నేటికీ కొన్ని నిర్మాణాలు సజీవ సాక్ష్యంగా నిలుస్తున్నాయి. అందులో ముందు వరుసలో ఉంటుంది ఎస్సారెస్పీ ప్రాజెక్టు. 1963లో నిర్మించిన ఈ ప్రాజెక్టు నేటికీ చెక్కుచెదరలేదు. ఉత్తర తెలంగాణకు వరప్రదాయినిగా నిలుస్తున్నది. ఎస్సారెస్పీకి ముందుగానే నిజాం హాయంలో ప్రస్తుత కామారెడ్డి జిల్లాలో నిజాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణం 1931లో చేపట్టారు. ఇవే కాకుండా రోడ్లు, వంతెనలు ఇవన్నీ ఇంజనీర్ల ప్రతిభకు తార్కాణాలు. ఇక కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా గోదావరి వరద జలాలను రివర్స్ పంపింగ్ ద్వారా ఎస్సారెస్పీ, నిజాంసాగర్ ప్రాజెక్టులకు మళ్లించడం మరో అద్భుతంగా నిలిచింది. ఇదే కాకుండా మిషన్ భగీరథలో భాగంగా ఇంటింటికీ మంచినీరు అందుతుం దంటే అదంతా ఇంజనీర్ల చలవే.

దశాబ్దాల చరిత్ర.. పోచారం

- 108 ఏళ్లు దాటిన దృఢంగా ప్రాజెక్టు
- రెండు జిల్లాలకు పారే విధంగా రూపకల్పన
- రైతుల పాలిట వరంగా మారిన పోచారం నిర్మాణం
- 1918లో నిర్మాణం పూర్తి



పోచారం ప్రాజెక్టు ముఖచిత్రం



దిగువకు విడుదలవుతున్న నీరు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

108 ఏండ్లు దాటినా.. చెక్కు చెదరకుండా పోచారం ప్రాజెక్టు నిర్మాణ రూప కల్పనకు మారుపేరుగా మారింది. మంజీరా నదికి ఉపనది అయిన ఆలేరు వాగుపై నిజాం ప్రభుత్వం 1916 నుంచి 1918 వరకు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు. ఆనాటి నుంచి నేటి వరకు వానాకాలం, యాసంగి రెండు పంటలకూ పోచారం జలాశయం తాగు, సాగునీరును అందిస్తోంది. అప్పట్లోనే నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు నీరందించే విధంగా అప్పటి ఇంజనీర్లు రూపకల్పన చేయడం వారి మేథాశక్తికి సలాం కొట్టాల్సిందే.

ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండి నాగిరెడ్డిపేట్, ఎల్లారెడ్డి రెండు మండలాలకు తాగు, సాగునీరును అందిస్తుంది. ఆ కాలంలో రెండు జిల్లాల సరిహద్దుల్లో ఈ ప్రాజెక్టు నిర్మాణం చేయడం ఇక్కడ ప్రజలకు వరంగా మారింది. ఈ జలాశయం కామారెడ్డి జిల్లాలోని ఎగువ ప్రాంతాలైన గాంధారి, లింగంపేట్, గుండారం ప్రాంతాల్లో భారీ వర్షాలు కురవగానే ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండుతుంది. నాగిరెడ్డిపేట్ మండలంతో పాటు ఎల్లారెడ్డి మండలం కలిపి 18 ఎకరాలకు సాగునీరు అందిస్తుంది. 13 కాలువల ద్వారా పంటలకు నీరందిస్తుంది. ఈ ప్రాజెక్టు పూర్తిసామర్థ్యం 1.820 టీఎంసీలు 1464 ఎంసి ఎఫ్‌టి ప్రాజెక్టు నీటి ద్వారా వానాకాలం యాసంగి కలిపి 18 వేల ఎకరాల పంటకు నీరందిస్తుంది.

ప్రాజెక్టు గొప్పతనం..

రెండు జిల్లాల సరిహద్దుల్లో పోచారం ప్రాజెక్టు నిర్మించడంతో రెండు జిల్లాలకు నీరందించే విధంగా రూపకల్పన అద్భుతంగా ఉంది. కామారెడ్డి జిల్లాలోని నాగిరెడ్డిపేట్, ఎల్లారెడ్డి మండలాలకు నీరందిస్తుంది. మెదక్ జిల్లాలోని బూరుగుపల్లి, వాడి, రాజీపేట గ్రామాలకు బోరుబావులకు పోచారం నీరే ఆధారం. పోచారం ప్రాజెక్టు నిండిన తరువాత పొంగి ప్రవహించిన నీరు వృథా కాకుండా నిజాంసాగర్ ప్రాజెక్టులోకి వెళ్లే విధంగా రూపకల్పన చేయడం చాలా గొప్పగా ఉంది. రెండు జిల్లాలకు సరిహద్దుల్లో నిర్మించిన జలాశయం ప్రస్తుతం కామారెడ్డి జిల్లాకు రెండు పంటలకు నీరందిస్తుంది. మెదక్ జిల్లా ఘన్పూర్ కెనాల్ నుంచి పోచారం ప్రాజెక్టులోకి నీరు వచ్చే విధంగా రూపకల్పన చేశారు. అప్పట్లో కేవలం రంగు సున్నం సుత్తి రాయితో ప్రాజెక్టు నిర్మించారు. ప్రాజెక్టు నిర్మించి 108 ఏళ్ల సంవత్సరాలు దాటినా.. నేటికీ చెక్కుచెదరకపోవడం ఇంజనీర్ల మేథాశక్తికి నిదర్శనంగా చెప్పవచ్చు. ప్రాజెక్టు అందాలు తిలకించడానికి వచ్చిన పర్యాటకులకు రెండు అతిథి గృహాలను నిర్మించారు.

బ్రిడ్జి నిర్మాణం అద్భుతం..

కామారెడ్డి జిల్లా మీదుగా మెదక్ జిల్లా ప్రవేశం ప్రాజెక్టు బ్రిడ్జి పైనుంచి వెళ్లే విధంగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. ప్రతిరోజు ఈ బ్రిడ్జిపై నుంచి వందల వాహనాలు మెదక్ పట్టణం మీదుగా హైదరాబాద్ వెళుతుంటాయి. పెద్ద వాహనాలు వందల సంఖ్యలో వెళుతుంటాయి. గత 18 సంవత్సరాల క్రితం మావోయిస్టులు ఈ బ్రిడ్జ్ కూల్చడానికి బాంబు పెట్టడం జరిగిందని, బాంబు దాడికి తట్టుకొని నేటికీ జరగకుండా బ్రిడ్జి వాహనదారులకు ఉపయోగపడుతుంది.

ప్రాజెక్టుకు వేలాదిగా పర్యాటకులు..

ప్రతి సంవత్సరం ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండగానే నీరు మత్తడి దూకుతాయి. ఆ నీటిని చూడటానికి ఆ నీటిలో జలాశ జలకలాడటానికి వేలాదిగా పర్యాటకులు వస్తుంటారు. కామారెడ్డి, మెదక్, నిజామాబాద్, నరసాపూర్, రామాయంపేట, తూప్రాన్, చేగుంట, హైదరాబాద్ ఇవి కాకుండా చాలా దూరం నుంచి వేల సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారు. ఈ అందాలు తిలకించడం, ప్రాజెక్టు అందాలను కెమెరాలో బంధిస్తారు. పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దితే అభివృద్ధి చాలా జరుగుతుందని ఇక్కడి ప్రాంత ప్రజలు చెబుతున్నారు.

మరమ్మతులకు నివేదికలను అందించాం

- ఇరిగేషన్ డిఈ పోచమల్లు



నవతెలంగాణ-కామారెడ్డి

గత కొద్దిరోజుల క్రితం కురిసిన వర్షాలకు కామారెడ్డి డివిజన్‌లో వివిధ మండలాల్లో ధ్వంసమైన చెరువులు, కుంటల మరమ్మతులకు నివేదికను ప్రభుత్వానికి పంపించినట్టు కామారెడ్డి డివిజన్ ఇరిగేషన్ డీఈ పోచమల్లు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కొద్ది రోజుల క్రితం డివిజన్‌లో కురిసిన భారీ వర్షాలకు ధ్వంసమైన కుంటల, చెరువుల మరమ్మతులకు కావలసిన నిధుల కోసం ఆర్థిక అంచనాలను పంపించాలని ప్రభుత్వం సూచించడంతో అంచనాలు వేసి పంపించినట్టు పేర్కొన్నారు. అందులో భాగంగా భిక్కనూర్ మండలంలోని బబులు చెరువుకు రూ.97వేలు, దోమకొండ మండలంలోని కాముని చెరువు మరమ్మతుకు రూ.99వేలు, రెడ్డిపేట మండలంలోని దామరచెరువు మరమ్మతుకు రూ.85 వేలు, మంథని దేవునిపల్లి శివారులో గల పాల్వంచ వాగుకు రూ.30వేలు నిధులు కావాలని అంచనాలను ప్రభుత్వానికి పంపినట్టు వివరించారు. ఇందులో పర్మినెంట్ మరమ్మతు కోసం బంజేపల్లిలోని దవడలోని కుంట, అడ్లూరు బయన్నచెరువు చెక్‌డాం 1, ఏల్పుగొండలోని కిష్టయ్య మత్తడి వీటికి పర్మినెంట్ మరమ్మతుల కోసం ఎంత ఖర్చవుతుందో అంచనాలు వేసి పంపించినట్టు పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాగానే మరమ్మతు పనులను చేపడతామని తెలిపారు.

ఇంజినీర్‌లది సామాజిక బాధ్యత

నవతెలంగాణ-మెండోర



మాట్లాడుతున్న రమేశ్‌బాబు

'ఇంజినీరింగ్ విద్య అన్నది ఏదో పట్టా అందుకునేందుకు కాదు. ఇంజినీర్‌లది సామాజిక బాధ్యత. మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ విద్యను అభ్యసించి దేశాభివృద్ధికి ఏ విధంగా పాటుపడ్డారో అదేకోవలో నేటి యువత వినూత్మకంగా ఆధునిక సాంకేతిక రంగాలలో నైపుణ్యాన్ని జోడించి దేశ ప్రగతికి బాటలు వేయాలి. ఆ బాధ్యత ఇంజినీరింగ్ అభ్యసించే ప్రతి ఒక్కరిపైనా ఉంది. ఆ సామాజిక బాధ్యతను నిర్వర్తించి నప్పుడే ఇంజినీర్‌కు తన విధుల పట్ల సంతృప్తి కలుగుతుందని' ఎస్సారెస్పీ జల విద్యుత్ కేంద్రం(జెన్‌కో) సీఈ రమేశ్‌బాబు తెలిపారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి-ఇంజినీర్స్ డే పురస్కరించుకొని నవతెలంగాణకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ విశేషాలు ఆయన మాటల్లోనే..

ఇంజినీర్‌ల వల్లే దేశం ప్రగతిపథంలో..

రాష్ట్రం గాని దేశం గాని ప్రగతిపథంలో అభివృద్ధిని సాధించాలంటే ఎంతో సాంకేతిక నైపుణ్యం సామర్థ్యం కలిగిన ఇంజనీరింగ్‌ల వల్లే సాధ్యమవుతుంది. ఇంజనీరింగ్ విద్యను అభ్యసించ డానికి ఆదర్శం మోక్షగుండం విశ్వేశ్వరయ్య. అప్పట్లో సాంకేతికంగా అభివృద్ధి సాధించనప్పటికీ సైతం ఎన్నో ప్రాజెక్టులు చెప్పట్టిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య ప్రస్తుత ఇంజినీర్‌లకు స్ఫూర్తి ప్రదాత. ఈరోజు ఏదైతే మనం అభివృద్ధిని సాధించామో అది ఆయన వేసిన బీజమే.

నైపుణ్యాన్ని జోడించాలి

ఎందరో ఇంజనీర్‌లు వేరువేరు రంగాలలో సివిల్, మెకానికల్, స్టీల్, ఎలక్ట్రికల్ వివిధ రంగాలలో వారి నైపుణ్యాన్ని జోడించి నేడు సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందడానికి తోడ్పాటు అందిస్తు న్నారు. ముఖ్యంగా తెలంగాణ పవర్ జనరేషన్ ఆపరేషన్ కు సంబంధించి ఎండాఫ్ ఇన్నబెలీస్ ప్రాజెక్టులు స్థాపించబడ్డాయి. మొట్టమొదటిగా హైడ్రో పాలిక్ విద్యుత్ నుండి అంచెలంచెలుగా టర్మల్ విద్యుత్ వరకు నవీకరించుకుని జల విద్యుత్ ఉత్పత్తిని తయారు చేసుకుంటున్నట్టు తెలిపారు. నేటి ఆధునిక వ్యవస్థలో సోలార్ పవర్, పంపు హౌస్ స్టోరేజ్ ప్లాంట్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాం.

మోక్షగుండం విశ్వేశ్వరయ్య మార్గదర్శకం

నేటి యువత మోక్షగుండం విశ్వేశ్వరయ్య మార్గదర్శకంగా తీసుకోవాలి. ఆయన నాడు ఇంజనీరింగ్ విద్యను అభ్యసించి దేశాభివృద్ధికి ఏ విధంగా అయితే పాటుపడ్డారో అదే కోవలో వినూత్నంగా ఆధునిక రంగంలో మరియు సాంకేతిక రంగాలలో నైపుణ్యాన్ని జోడించి దేశ ప్రగతికి బాటలు పరిచే బాధ్యత ఇంజనీరింగ్ అభ్యసించే ప్రతీ ఒక్కరిపైన ఉంది. ఇంజనీరింగ్ విద్యను అభ్యసించే యువత రాష్ట్ర, దేశ అభివృద్ధికి తోడ్పడాలి. అప్పుడే మన సామాజిక బాధ్యత మనం నిర్వహిస్తున్న విధులలో సంతృప్తిని పొందగలుగు తాము. కావున ప్రతీ ఒక్కరు వారి వారి రంగాలలో వారి వారి సాంకేతిక రంగాలలో అవిశ్రాంత కృషి చేసి ప్రగతికి బాటలు పరువాలి. అప్పుడే మనం మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు పరిపూర్ణమైన నివాళులు అర్పించగలం.

- ఆ విధంగా విధులు నిర్వర్తించినప్పుడే సంతృప్తి
- నైపుణ్యం జోడించి కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టడమే విశ్వేశ్వరయ్యకు అర్పించే నివాళి
- ఎస్సారెస్పీ జల విద్యుత్ కేంద్రం(జెన్‌కో) సీఈ రమేశ్‌బాబు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
5
ఆదివారం | సెప్టెంబర్ 15, 2024 | www.navatelangana.com

నేడు మద్యం దుకాణాల బంద్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈనెల 15న (నేడు) గణేశ్ నిమజ్జనం, శోభాయాత్రకు నిజామాబాద్ జిల్లాలో సంబంధిత అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో నిజామాబాద్ గణేశ్ నిమజ్జనం దృష్టిలో పెట్టుకుని నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వైన్ షాపులు, బార్లు, కల్లు దుకాణాలు మూసివేయాలని సీపీ కల్మేశ్వర్ శనివారం ఆదేశిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. నేడు ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సోమవారం ఉదయం 10 గంటల వరకు మద్యం అమ్మరాదని తేల్చి చెప్పారు. అలాగే బార్లు, క్లబ్బు మూసేయాలని ఆదేశించారు. ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరంగా కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రాష్ట్ర వ్యవసాయ సలహాదారులుగా బాధ్యతలు స్వీకరించిన పోచారం

నవతెలంగాణ-నిజామాబాద్ డెస్క్


శుభాకాంక్షలు తెలియజేస్తున్న షబ్బీర్ అలీ

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులుగా పోచారం శ్రీనివాస్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లోని నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ రాష్ట్ర ఉద్యాన శాఖ భవనంలోని తన కార్యాలయంలో శనివారం బాధ్యతలు స్వీకారోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు మంత్రులతో పాటు ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణరావు, ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, ఎంపీ సురేశ్ శెట్కార్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు కాసుల బాలరాజు, ఈరవత్రి అనిల్ కుమార్ తదితరులు పోచారంను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

బీమా కల్పించలే.. ధీమా ఇవ్వలే


మురిగిపోయిన పత్తిపంట

- పంటకు బీమా కల్పించడంలో తాత్సారం
- ఇటీవల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం
- తీవ్రంగా నష్టపోయిన రైతులు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే ఆదుకోవాలంటున్న అన్నదాతలు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

విత్తనం నాటింది మొదలు.. పంట చేతికి వచ్చే వరకూ రైతుకు కంటిమీద కునుకు ఉండదంటే అతిశయోక్తి కాదు. నీటి వసతి లేకున్నా, కరెంట్ సమస్యలు వచ్చినా చీడపీడల బారిన పడ్డా ఎంతో శ్రమకోర్చి పంటను రక్షించుకునే ప్రయత్నం చేస్తుంటాడు. అంత చేస్తున్న రైతుపై అప్పుడప్పుడు పకృతి ప్రకోపం చూపిస్తుటది. దీంతో అప్పటి వరకు కాపాడుకుంటూ వచ్చిన పంట నేలపాలవుతుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పలు చోట్ల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. అయితే పంటకు బీమా చెల్లిస్తే.. పంటకు వాటిల్లిన నష్టానికి పరిహారం అందే అవకాశం ఉంటుండే. కానీ ఇప్పటి వరకు బీమాపై ప్రభుత్వం విధానాలు రూపొందించకపోవడంతో పకృతి ప్రకోపాల సమయంలో రైతులు నష్టపోతున్నారు. ఇప్పటికైనా ఆలస్యం చేయకుండా బీమా సౌకర్యం కల్పించాలని అన్నదాతలు కోరుతున్నారు.

కామారెడ్డి జిల్లాలో 80 శాతం మంది రైతులు వర్షాధారం మీదనే ఆధారపడి పంటలు పండిస్తుంటారు. సాగుకు యోగ్యమైన


రాస్తారోకో చేపట్టిన రైతులు(ఫైల్)

భూమి 5 లక్షల ఎకరాలకు పైగా ఉండగా.. నాలుగు లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగవుతుంటాయి. అయితే కామారెడ్డి జిల్లాలో అధిక వర్షం కురిసినా.. అవసరం మేరకు కురవకపోయినా పంటలకు నష్టం జరుగుతుంది. ఈ క్రమంలో కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ బీమా పథకంలో చేరడం రైతులకు కీలకంగా మారింది. ఈ పథకంలో భాగంగా రైతులకు పంట రుణాలు మంజూరుచేసే సమయంలో బ్యాంకులు వారి నుంచి పంటలకు ప్రీమియం కట్ చేసుకుంటుంది. ఇందులో రైతు వాటాతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం వేర్వేరుగా బీమా కంపెనీలకు వాటా చెల్లిస్తుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2018- 19 వరకు ఈ పథకాన్ని అమలు చేయగా ఆనంతరం అప్పటి ప్రభుత్వం బీమా కంపెనీలకు వాటా చెల్లించకపోవడంతో ఈ పథకం అర్థాంతరంగా నిలిచిపోయింది. రైతుల నుంచి కూడా ప్రీమియం తీసుకోవడం లేదు. దీంతో ప్రకృతి వైపరిత్యాలు సంభవించి పంటలకు నష్టం వాటిల్లిన సందర్భంలో బీమా కంపెనీల నుంచి పరిహారం రావడం లేదు. మరోపక్క కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం లేకపోవడం కూడా సమస్యగా మారుతోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఈ ఏడాది ప్రభుత్వం మీదనే భరోసా..!

పెద్దకొడప్‌గల్ మండలంలో సుమారు 2000 మంది రైతుల మండలంలోని 15 వేల ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు. 3180 ఎకరాల్లో పత్తి పంట సాగవుతుండగా.. 2800 ఎకరాల్లో సోయా, మరో 1600 ఎకరాల్లో కందులు, 5350 ఎకరాల వరి పంట పెసర్లు మినుములు 600 ఎకరాలు సాగు చేయగా.. మిగితా వాటిలో వివిధ రకాల పంటలు సాగు చేస్తున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ ఆరంభంలోనే ఆయా పంటలకు సంబంధించి రైతుల నుంచి ప్రీమియం తీసుకునే వెసులుబాటు ఉండేది. కానీ రాష్ట్ర ప్రభుత్వం బీమా కింద రైతుల వాటాను సైతం ప్రభుత్వమే చెల్లిస్తుందని ఎన్నికల సమయంలో హామీనిచ్చింది. ఈ ఏడాది జులై 15వరకు ప్రీమియం చెల్లించేందుకు గడువు ఉండగా.. ప్రభుత్వం ఆలోగా బీమా కంపెనీలకు ప్రీమియం చెల్లించలేదని తెలిసింది. దీంతో ఇన్సురెన్సు కంపెనీల నుంచి పంటలకు పరిహారం రాకుండాపోయింది. తాజాగా అతివృష్టి కారణంగా నదులు, వాగులు ఉప్పొంగి సమీప పంట పొలాలను ముంచెత్తాయి. మండల వ్యాప్తంగా సుమారు 5వేల ఎకరాల్లో పత్తి, సోయా తదితర పంటలకు నష్టం వాటిల్లగా.. మిగితా మండలాల్లో ఇదే తరహా పరిస్థితి ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం పంటలు నష్టపోవడం.. బీమా సౌకర్యం లేని పరిస్థితిలో ప్రభుత్వమే రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలనే డిమాండ్లు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

ప్రభుత్వమే పరిహారం చెల్లించాలి
బర్దాల్ గోపాల్ సింగ్ రైతు



ఎనిమిది ఎకరాల్లో పత్తి పంట వేశాను. ఇటీవల వచ్చిన వరదల కారణంగా పంటంతా వరదపాలైంది. ఎకరానికి రూ.35వేల వరకు పెట్టుబడి రూపంలో ఖర్చు చేశాను. ఫసల్ బీమా సౌకర్యం ఉంటే పరిహారం వచ్చేది. కానీ ప్రస్తుతం ఈ సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ప్రభుత్వమే పరిహారం అందించి ఆదుకోవాలి.

పరిహారం చెల్లించి ఆదుకోవాలి
ప్రతాప్‌రెడ్డి మాజీ ఎంపీపీ



అధిక కారణంగా వర్షాల వరదలు సంభవించి మండలంలో 5వేల ఎకరాల వరకు పంటలకు నష్టం వాటిల్లింది. పంటలకు బీమా కోసం ప్రీమియం తామే చెల్లిస్తామని ఎన్నికల సమయంలోనూ ప్రభుత్వం చెప్పింది. కానీ చెల్లించలేకపోయింది. తాజాగా రైతులు పంటలకు నష్టం వాటిల్లడంతో బీమా రాలేని పరిస్థితి నెలకొంది. ఈక్రమంలో ప్రభుత్వమే రైతులకు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలి.

ప్రభుత్వం నుంచి గైడ్‌లైన్స్ రాలేదు
కిషన్. మండల వ్యవసాయశాఖ అధికారి



ప్రభుత్వ ఆదేశాల మేరకు నష్టపోయిన పంటల వివరాలపై సర్వే చేపడుతున్నాం. ఫసల్ బీమాకు సంబంధించి మాకు ఎలాంటి సమాచారం లేదు. దీనికి సంబంధించిన గైడ్లెన్స్ రాలేదు. పంట నష్టం వివరాలు ప్రభుత్వానికి నివేదిస్తాం.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

తెలంగాణ మున్సిపల్ హెల్పర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్


సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రజా పాలన పేరుతో ప్రజాదరణ పొంది అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. మున్సిపల్ కార్మికులకు రక్షణ కల్పిస్తామని, పర్మినెంట్ చేస్తామని మేనిఫెస్టోలో పెట్టిందని, ఇచ్చిన హామీ మేరకు పర్మినెంట్ చేయాలని తెలంగాణ మున్సిపల్ హెల్పర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ డిమాండ్ చేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజనర్సు అధ్యక్షతన కామారెడ్డి మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం శనివారం నిర్వహించారు. అంతకుముందు సీతారాం ఏచూరీకి సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.

అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల్లో అత్యధికంగా దళితులు, బడుగు, బలహీన వర్గాల ప్రజలే పనిచేస్తున్నారన్నారు. వీరి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ముందుగానే ఆలోచించి మేనిఫెస్టులో పెట్టడం జరిగిందనీ, ఇప్పటికైనా మున్సిపల్ కార్మికులు పేమెంట్ చేయాలని, వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, కార్మికులు చనిపోతే మట్టి ఖర్చులు 30000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. 60 సంవత్సరాలు నిండిన కార్మికులకు 10 లక్షల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, మున్సిపల్ కార్మికుల స్థానిక సమస్యలు పరిష్కరించాలన్నారు. దుస్తులు, సబ్బులు, రెయిన్ కోట్‌లు ఇవ్వాలనీ, మున్సిపల్ కార్మికులకు న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించాలని జనరల్ బాడీ సమావేశం నిర్ణయించిందన్నారు.

సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళనలు చేపట్టనున్నామని, అక్టోబర్ 8వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేస్తామని, మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయని యెడల చలో సిడిఎంఏ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్, నాయకులు మహబూబ్, అధ్యక్షులు ప్రభాకర్, నాయకులు దీపక్, శివ, రాజవ్వ, జ్యోతి, కందారం రాజమణి, కిషన్, విజయ్ 200 మంది మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.


హాజరైన కార్మికులు, నాయకులు

బస్సుల కోసం గంటల తరబడి పడిగాపులు


కిక్కిరిసి ఉన్న బస్సులోకి ఎక్కేందుకు ప్రయాణికుల పాట్లు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని పద్మాజివాడి చౌరస్తాలో గంటల తరబడి బస్సు ల కోసం ఎదురుచూపులు తప్పడం లేదు. బాన్సువాడ-గాంధారికి వెళ్లే ప్రయాణికులు గంటల తరబడి ఎదురుచూస్తున్నారు. కామారెడ్డి నుంచే బస్సులలో కిక్కిరిసిన ప్రయాణికులతో బస్సులో ఉండటంతో కొంత మంది కండక్టర్‌లు బస్సును ఆపి ఆపనట్లు ఆపి వెనుక బస్సు వస్తుందని చెప్పి వెళ్లిపోతున్నట్టు ప్రయాణికులు వాపోతున్నారు. ఏ బస్సు చూసినా కిక్కిరిసిన ప్రయాణికులతో కనిపిస్తుందని, బస్సులు తక్కువ ప్రయాణికులు ఎక్కువ అయ్యారు. ఓపిక నశించిన కొందరు ప్రయాణికులు బస్సుకు అడ్డం తిరుగుతూ డ్రైవర్‌లతో గొడవకు దిగుతున్నారు. ప్రయాణికులకు సరిపడ బస్సు లను ఏర్పాటు చేయలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

పిల్లలకు రుచికరమైన భోజనం పెట్టాలి

- జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాలను, సంక్షేమ వసతిగృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్


వంటగదిని పరిశీలిస్తున్న కలెక్టర్..


వసతిగృహంలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు పరిశీలన

నవతెలంగాణ-మోపాల్/నిజామాబాద్‌సిటీ

విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం పెట్టాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు సూచించారు. మోపాల్ మండలం కంజరలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, డార్మెటరీ, స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్, టాయిలెట్స్, ఆఫీస్, స్టాఫ్ రూమ్ లు తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. బోధనా సిబ్బంది హాజరును, సీ.సీ కెమెరాల పనితీరును పరిశీలించారు. విద్యార్థులను పలుకరించి వారికి అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలు, రోజువారీ దినచర్య గురించి ఆరా తీశారు. జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ స్కూల్ ఆవరణలో నూతనంగా నిర్మించిన భవన సముదాయం, డార్మెటరీని సందర్శిం చారు. హాస్టల్, రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్వహణ సజావుగా ఉండడం, పరిసరాలు పరిశుభ్రంగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా ఏమైనా మౌలిక సదుపాయాలు అవసరం ఉన్నాయా అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. సరిపడా సిబ్బంది, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, నీటి వసతి వంటి అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అయితే వినాయకనగర్ సంక్షేమ వసతి గృహానికి చెందిన విద్యార్థినులు అనునిత్యం బోర్గం(పి) పాఠశాలకు వెళ్లి వచ్చేందుకు రవాణా వసతి లేక ఇబ్బందులు పడుతున్నారని, బడి వేళల్లో ఉదయం, సాయంత్రం పూట బస్సు సదుపాయం కల్పించాలని హాస్టల్ నిర్వాహకులు కోరగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కలెక్టర్ వెంట జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారిణి నిర్మల, సహాయ సంక్షేమ అధికారి భూమయ్య, మోపాల్ ఎంపీడీఓ రాములు తదితరులు ఉన్నారు.

బాలికపై లైంగికదాడికి యత్నం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామా బాద్ నగరంలోని 5వ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ బాలికపై లైంగికదాడి యత్నం జరిగిందని ఐదవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ గంగాధర్ శనివారం తెలిపారు. దాడికి యత్నించిన వ్యక్తిపై పోక్సో కేసు నమోదు చేసినట్టు తెలిపారు. నగరానికి చెందిన అజీమ్ (56) ఓ మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం అజీమ్ మహిళ ఇంటికి వెళ్లి ఆమె కూతురిని బెద్రూం తీసుకెళ్తుండగా గమనించిన తల్లి కొట్టడంతో అక్కడి నుంచి పరారయ్యాడని చెప్పారు. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై వివరించారు.

ధర్పల్లిలో ఇద్దరికి డెంగ్యూ

నవతెలంగాణ-ధర్పల్లి

మండల కేంద్రంలో ఇద్దరికీ డెంగ్యూ సోకినట్టు శుక్రవారం వైద్యులు నిర్ధారణ చేసినట్టు ఎంపిడిఓ బాలకృష్ణ తెలిపారు. దీంతో స్పందించిన అధికారులు డెంగ్యూ సోకినా నివాసాల సమీపంలోని 50 గృహాల్లో శానిటేషన్‌తో పాటు దోమల మందు పిచికారీ చేసినట్టు తెలిపారు. ప్రజలు దోమల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

నిమజ్జనానికి వినాయకుల బావి సిద్ధం

ట్యాంకర్ నీటితో బావిని నింపుతున్న మున్సిపల్ సిబ్బంది


ట్యాంకర్‌తో బావిలో నీటిని నింపుతున్న సిబ్బంది

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలో వినాయక విగ్రహాల నిమజ్జనానికి అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తుంది. దీంట్లో భాగంగా నగరంలోని వినాయక్‌నగర్‌లో గల వినాయకుల బావిలో ఇది వరకే పూడిక తీత పనులు పూర్తవ్వగా.. తాజాగా మున్సిపల్ సిబ్బంది ట్యాంకర్‌లతో నీటిని తీసుకొచ్చి బావిని నింపుతున్నారు. ఐదు ఫీట్ల ఎత్తు వరకు ఉన్న విగ్రహాలను మాత్రమే ఇక్కడ బావిలో వేసేందుకు అనుమతి ఉంది.

బాలుడి దారుణ హత్య


రాకేష్(ఫైల్)

- నాలుగు రోజుల క్రితం కిడ్నాప్
- జీవాల విషయంలో గొడవతో జీతగాడి ఉన్మాదం..?

నవతెలంగాణ-బాల్కొండ

అభం శుభం తెలియని బాలుడి దారుణ హత్య ఘటన తీవ్ర విషాదం నింపింది. ఈ ఘటన బాల్కొండ మండల కేంద్రంలో శనివారం వెలుగుజూసింది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన కచ్చు రాకేష్ (12) నాలుగు రోజుల క్రితం కనిపించకుండా పోయాడు. కాగా రాకేష్‌ను బాల్కొండకు చెందిన బండి నరేందర్ అనే యువకుడు ఇంటి వద్ద నుండి తీసుకెళ్లాడు. అప్పటినుండి రాకేష్ కనబడకపోవడంతో తల్లి కచ్చు బాను బాల్కొండ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు మిస్సింగ్, కిడ్నాప్ కేసు నమోదు చేశారు. రాకేష్ ఆచూకీ కోసం గత మూడు రోజుల నుండి గాలించారు. శనివారం మండల కేంద్రంలోని ఖిల్లా గుట్టలో కుటుంబ సభ్యులు బాలుడి మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం


ఘటనా స్థలం వద్ద పోలీసులు

అందించారు. ఘటన స్థలాన్ని ఏసీపీ బస్వారెడ్డి, సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్సై నరేష్ పరిశీలించారు. డాగ్ స్క్వాడ్ క్లూస్ టీం తో అణువణువు పరిశోధించారు. రాకేష్ మేనమామ మేకలను మేపేందుకు బండి నరేంద్ర జీతంగా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో తగాదాలు జరిగినట్టు సమాచారం. ఈ కారణం చేతనే బండి నరేంద్ర రాకేష్‌ను హత్య చేశాడని రాకేష్ బంధువులు ఆరోపిస్తున్నారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేపడుతున్నారు. హత్యలో ఇంకా ఎవరెవరు హస్తం ఉందో విచారణ చేపడుతున్నారు.

కా గా బాలుడి హత్య ఘటన ఇటు మండల కేంద్రం తో పాటు అటు చిట్టాపూర్‌లో తీవ్ర విషాదం నింపింది. అభం శుభం తెలియని బాలుడిని హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన

నిందితున్ని తమకు అప్పగించాలని డిమాండ్ చేస్తూ బాలుని కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళనకు దిగారు. పసిబాలుడు అని కనికరం లేకుండా ఘోరంగా చంపడం ఏంటని ప్రశ్నించారు. నిందితున్ని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రాకేష్‌ను చంపిన నరేందర్ ను తమకు అప్పగించాలని, అప్పటివరకు డెడ్ బాడీని తీసేదిలేదని పట్టుబట్టారు. నిందితున్ని అరెస్టు చేసి, న్యాయం చేస్తామని ఏసీపీ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

నేడు విజయ స్ఫూర్తి

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధి కోటర్మూరులోని జీఆర్ గార్డెన్‌లో ఆదివారం మండల ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు విజయస్ఫూర్తి కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు ప్రోగ్రాం కన్వీనర్లు శ్రీ భాషిత సుందర్, నలంద ప్రసాద్ శనివారం తెలిపారు. అసోసియేషన్‌లో సభ్యత్వం ఉన్న ప్రతి పాఠశాల తమ పదవ తరగతి విద్యార్థులను ఇట్టి కార్యక్రమానికి పంపాలని, విద్యార్థుల బోర్డు పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటి నుండే పిల్లలను మానసికంగా దృఢంగా తయారుచేయడానికి, ప్రతీ సబ్జెక్టులో మెలుకువలు తెలుపడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు భరత్ చంద్ర, మల్లయ్య, కార్యదర్శి విద్యా ప్రవీణ్ పవార్, జెంటిల్ కిడ్స్ ప్రకాష్, కాంతి గంగారెడ్డి, మానస గణేష్, స్కాలర్స్ వేణు, ప్రజ్ఞ వంశీ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పలువురు

రాష్ట్రస్థాయి ఉత్తమ విద్యావేత్త అవార్డు

నవతెలంగాణ-ఆర్మూర్

హైదరాబాద్‌లోని శుభం సెలబ్రేషన్ కన్వెన్షన్ హాల్లో ఆల్ ఇండియా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "ఉత్తమ విద్యావేత్తలకు సన్మానం" కార్యక్రమంలో పట్టణంలోని గాంధీ నగర్ లో గల ఆక్స్‌ఫర్డ్ పాఠశాలకు చెందిన కరస్పాండెంట్ మానస గణేష్‌కు శనివారం ఉత్తమ విద్యావేత్త అవార్డును అందించి సన్మానించారు. ఉత్తమ విద్యను అందించి విద్యార్థులను ఉన్నత స్థితికి తీసుకు వెళుటకు కృషి చేస్తున్నందుకు ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా మానస గణేష్ మాట్లాడుతూ తాను పొందిన ఉత్తమ విద్యావేత్త అవార్డును తమ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ అంకితం చేస్తున్నానని అన్నారు. విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులు ఈ అవార్డుకు ప్రధాన కారణమని వారన్నారు. అవార్డు ప్రధానం చేసిన ఆల్ ఇండియా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు విద్యార్థుల ఉన్నతికి ఇంకా కృషి చేయవలసిన బాధ్యత పెంచిందని వారు అన్నారు.



చోరీ కేసులో 10 నెలల జైలు శిక్ష

నవతెలంగాణ-కంఠేశ్వర్

దొంగతనం కేసులో నిందితుడి మీద అభియోగాలు రుజువు కావడంతో రెండవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీనివాసరావు నిందితునికి 10 నెలల సాధారణ జైలు శిక్ష విధించారు. 2022 మార్చిలో గంగాస్థాన్ -2 లో ఉండే రంగప్ప గారి శంకర్ కుటుంబ సభ్యులతో సహా అవసర నిమిత్తం హైదరాబాద్ వెళ్ళగా గుర్తుతెలియని వ్యక్తులు అదే రోజు రాత్రి ఇంట్లో చొరబడ్డారు. ఇంట్లో ఉన్న బంగారు వస్తువులు, నగదు ఎత్తుకెళ్లారు. బాధితుడి పిర్యాదు మేరకు రూరల్ పోలీస్ లు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. అదే ఏడాది మే 7 న ఎస్ఐ లింబాద్రి బైపాస్ చౌరస్తాలో వెహికల్ చెకింగ్ నిర్వహిస్తున్న సమయంలో డిచ్పల్లి మండలం నడిపల్లికి చెందిన గణేష్ అనుమానాస్పదంగా సంచరించగా పట్టుకుని విచారించారు. గంగస్థాన్లో జరిగిన దొంగతనం తానే చేసినట్టు ఒప్పుకున్నాడు. అయితే అరెస్టు చేసి నిందితుని వద్ద నుండి దాదాపు 6 తులాల బంగారు, వెండి ఆభరణాలు రికవరీ చేసి రిమాండ్ చేసిన అనంతరం కోర్టులో సాక్షులను విచారించారు. దొంగతనం కేసులో నిందితుడి మీద అభియోగాలు రుజువు కావడంతో రెండవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీనివాసరావు నిందితునికి 10 నెలల సాధారణ జైలు శిక్ష విధించారు.

పట్టపగలే దేవాలయంలో చోరీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగర శివారులోని బోర్గాం కమాన్ సమీపంలో గల బ్యాంక్ కాలనీ సత్యనారాయణ స్వామి దేవాలయంలో పట్టపగలే దొంగలు చోరీకి పాల్పడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు శనివారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో దేవాలయ తలుపులు బద్దలు కొట్టి చొరబడ్డారు. శివుడి విగ్రహంపైన ఉన్న రాగి, పంచలోహ తొడుగులు దొంగిలించారు. గమనించిన స్థానికులు వారిని వెంబడించి ఒకరిని పట్టుకున్నారు. మరొకరు పారిపోయారు. పట్టుబడిన వ్యక్తిని 4వ టౌన్ పోలీసులకు అప్పగించారు. మరొక దొంగ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

పసుపు బోర్డు ఉద్యమ నాయకులు మృతి

నవతెలంగాణ-ఆర్మూర్


మనోహర్‌రెడ్డి (ఫైల్)

రైతు ఐక్య కార్యాచరణ కమిటీ నాయకుడు.. పసుపు బోర్డు సాధన ఉద్యమకారుడు ముత్యాల మనోహర్ రెడ్డి శనివారం మరణించారు. దీంతో జిల్లాలోని ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాల్లోని తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ప్రాంతంలో పసుపు బోర్డు సాధన కోసం 12 సంవత్సరాలు కాలుకు చెప్పులు లేకుండా (పాద రక్షలు) ప్రతిజ్ఞ వోని పట్టుదలతో తన వృద్ధాప్యాన్ని కూడా లెక్కచేయకుండా పాదయాత్రల్లో యువకుడి లాగా పాల్గొన్నారు. ఏదైతేనేమి పసుపు బోర్డు ప్రకటన వచ్చిన తర్వాత కాళ్లకు చెప్పులు వేసుకున్న ధీరశాలి మనోహర్ రెడ్డి అని, వారి కుటుంబానికి పలువురుతీవ్ర సంతాపం తెలిపారు.కాగా మనోహ ర్ రెడ్డి స్వస్థలం బాల్కొండ నియోజకవర్గంలోని మోర్తాడ్ మండలంలోని పాలెం.

మెడికల్ షాప్‌లో చోరీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని మూడవ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మెడికల్ షాప్ లో గుర్తు తెలియని దుండగులు చోరీ చేసి లక్ష నగదు ఎత్తుకెళ్లినట్లు మూడవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మహేష్ శనివారం తెలిపారు. నగరంలోని కంఠేశ్వర్ ప్రాంతంలోని గజానంద్ మెడికల్ షాప్లో చోరీ జరిగిందని మెడికల్ షాప్ నిర్వాహకుడు తెలిపారు. ఘటన స్థలానికి మూడవ పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఎస్సై వెళ్లి పరిశీలించారు. శుక్రవారం అర్ధరాత్రి దొంగలు తాళాలు పగలగొట్టి కౌంటర్లో ఉన్న రూ. లక్ష నగదు ఎత్తుకెళ్లారని మెడికల్ షాప్ యజమాని తెలిపారు. ఈ మేరకు మెడికల్ షాప్ నిర్వాకుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేష్ తెలిపారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని మహిళ మృతి


రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంగీత

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని ఆరవ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వాహనం ఢీకొని మహిళ మృతి చెందింది. ఆరవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకట్రావు వివరాల ప్రకారం..నవిపేట్ మండలం కోస్లి గ్రామానికి చెందిన మ్యాతరి సంగీత (45) తన భర్త అబ్బయ్యతో కలిసి బైక్‌పై నిజామాబాద్ వైపు వెలుతుండగా ఈ ప్రమాదం జరిగింది. గుర్తు తెలియన వాహనం డికోట్టడంతో సంగీత అక్కడికక్కడే చనిపోయింది. భర్త కళ్లెదుటే భార్య దుర్మరణం చెందగా ఆయన స్వల్పగాయాలతో బయటపడిన షాక్ నుంచి తెరుకోలేదు. హాస్టల్ లో ఉండి చదువుకుంటున్న తన పిల్లలను కలిసేందుకు భార్య భర్తలు వెలుతుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలిసింది. ఈ మేరకు నగరంలోని 6వటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

నవతెలంగాణ-నవీపేట్


మృతి చెందిన నరేష్

మండలంలోని అబ్బాపూర్(ఎం) గ్రామానికి చెందిన కాడం నరేష్ (26) రోడ్డు ప్రమాదంలో శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు ఎస్సై వినయ్ కుమార్ శనివారం తెలిపారు. అబ్బాపూర్ (ఎం) గ్రామానికి చెందిన నరేష్ గల్ఫ్ వెళ్ళేందుకు ఏజెంట్‌కు 65వేల చెల్లించగా వీసా వచ్చిందని మిగతా 20వేలు చెల్లించాలని చెప్పాడు. డబ్బుల కోసం నిజామాబాద్ లోని తన స్నేహితుడు వద్దకు వెళ్లి తిరిగి వస్తుండగా రాత్రి జగ్గారావు ఫారం వద్ద గుర్తు తెలియని జంతువు మోటార్ బైక్‌కి అడ్డం వచ్చింది. దీంతో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొనడంతో తలకు బలమైన గాయం కావడం 108 అంబులెన్స్‌లో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళుతుండగా మృతి చెందాడు. భార్య లత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వినయ్ కుమార్ తెలిపారు.

బషీరాబాద్‌లో రక్తదాన శిబిరం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్ గ్రామంలో శనివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా న్యూ స్టార్ యూత్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ వద్ద తలసేమియా చిల్డ్రన్స్ సొసైటీ సహకారంతో ఈ రక్త దాన శిబిరం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. యువజన సంఘాల సభ్యులు, యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి మాట్లాడుతూ వినాయక నవరాత్రుల సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం పట్ల న్యూ స్టార్ యూత్ సభ్యులను, రక్తదానం చేసిన యూత్, యువజన సంఘాల సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఆనంద్, దేవాదాయ సదర్ బందేల రాజు, న్యూ స్టార్ యూత్ సభ్యులు శంకర్, సౌమిత్, విజయ్, శేఖర్, భరత్, జైనంద్, నరేష్ ప్రసాద్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాలు తనిఖీ

- వసతులు, భోజనం నాణ్యతపై ఆరా

నవతెలంగాణ-విలేకరులు

మోర్తాడ్ : మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని తహసిల్దార్ సత్యనారాయణ శనివారం తనిఖీ చేశారు. మెనుపకారం భోజన వసతులను హాస్టల్లో సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలోని మూత్రశాలలను, డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా తనిఖీ చేసి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండాలని అన్ని సౌకర్యాలు కల్పించాలని వసతి గృహ వార్డెన్ సూచించారు. అసంపూర్తిగా ఉన్న డ్రైనేజ్‌తో పాటు మురుగుదొడ్ల నిర్మాణాన్ని పూర్తయ్యేటట్లు ఉన్నత అధికారులకు నివేదిక పంపించినట్లు తాసిల్దార్ తెలిపారు. విద్యార్థుల హాజరు పట్టిక, స్టోర్ రూమును పరిశీలించారు. విద్యార్థులకు సరైన భోజనాన్ని అందించాలని వసతిగృహ అధికారికి తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ రంజిత్ వసతి గృహ వార్డెన్ సాయి కుమార్ ఉన్నారు.

భీంగల్ రూరల్ : పట్టణంలోని ఎస్సీ బాలికల హాస్టల్ ను ఎంపీడీవో సంతోష్‌కుమార్ సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. వారి సమస్యలు తెలుసుకున్నారు. భోజన వసతి, బాత్రూం ,టాయిలెట్స్, పిల్లల డార్మెటీ, ఫుడ్, స్టాక్స్, వసతులు, పరిసరాల పరిశీలించారు. హాస్టల్‌లో నెలకొన్న సమస్యలు రెగ్యులర్ వార్డెన్ నియామకం, టాయిలెట్ రిపేర్, రూఫ్ లీకేజీ, డ్రైనేజీ నీరు బయటకు పోవడం కాంపౌండ్ వాల్ సమస్యలు కలెక్టర్‌కు నివేదించనున్నట్టు తెలిపారు.

ఏర్గట్ల : మండలకేంద్రంలోని ఎస్సి బాలుర వసతి గృహాన్ని శనివారం తనిఖీ నిర్వహించినట్లు ఎమ్మార్వో శ్రీలత తెలిపారు. ఇందులోభాగంగా బాలురు బసచేసే గదులను, వంటగదిని, భోజనాన్ని, విద్యార్థుల హాజరుపట్టికను, రికార్డులను పరిశీలించినట్లు చెప్పారు. విద్యార్థుల ఆరోగ్య సమాచారం అడిగితెలుసుకున్నాని తెలిపారు.


మోర్తాడ్: రికార్డులను పరిశీలిస్తున్న తహసీల్దార్


భీంగల్ రూరల్: మాట్లాడుతున్న ఎంపీడీవో సంతోష్ కుమార్

కమ్మర్‌పల్లి : మండలంలోని కోన సముందర్ గ్రామంలో షెడ్యూలు కులాల బాలికల వసతి గృహాన్ని ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ రికార్డులను, విద్యార్థినిల హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు. వంటగదిని సందర్శించిన ఆయన విద్యార్థులకు వండేందుకు సిద్ధంగా ఉన్న సరుకుల నాణ్యతను పరిశీలించారు. పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలని వంట మనుషులకు సూచించారు. వసతి గృహంలో మరుగుదొడ్లు, మూత్రశాలలు, విద్యార్థులు పడుకునే గదులను పరిశీలించారు. ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ వేసి శుభ్రం చేయించాలన్నారు. వసతి గృహం పరిసరాల్లో ఎక్కడ కూడా నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. వసతి గృహంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల గురించి వాకబు చేసిన ఆయన ఎవరైనా విద్యార్థులు జ్వరాలతో బాధపడుతున్నారా అని వార్డెన్ నవనీతను అడిగి తెలుసుకున్నారు. కాగా వసతి గృహంలో పలువురికి దోమతెరలు లేవని, నీటి వసతి కోసం బోరు లేదని వాటిని సమకూర్చాలని ఈ సందర్భంగా వార్డెన్ నవనీత ఎంపీడీవో దృష్టికి తీసుకువచ్చారు.

సెప్టెంబర్ 17ను బహుజన శ్రామిక జాతుల స్వయం గౌరవ రాజ్యాధికార సాధన దినోత్సవంగా నిర్వహించుకోవాలి

- బిఎల్‌పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండివెంకట్

నవతెలంగాణ-కంఠేశ్వర్

సెప్టెంబర్ 17న తెలంగాణ బహుజన శ్రామిక జాతుల సాయుధ ప్రతిఘటన పోరాటం రైతాంగ పోరాటమే కాదని, అది వృత్తి ఉత్పత్తి జాతులైన బహుజన శ్రామిక జాతుల స్వయం గౌరవ రాజ్యాధికార సాధన లక్ష్య సాధన పోరాటమని బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ అన్నారు. ఈ మేరకు శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగరంలోగల బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా కార్యాలయం ఎదుట సెప్టెంబర్ 17న తెలంగాణ సాయుధ పోరాటంలో అసువులు బాసిన నాలుగు వేల మంది బహుజన శ్రామిక గెరిల్లా యోధులను స్మరిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1946 నుండి 1951వరకు జరిగిన తెలంగాణ బహుజన శ్రామిక జాతుల సాయుధ ప్రతిఘటన పోరాటాన్ని, బహుజన శ్రామిక జాతుల స్వయం గౌరవ రాజ్యాధికార సాధన దినోత్సవంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. 1930లోనే ఆధిపత్య దోపిడి కులాలకు చెందిన భూస్వాముల వెట్టిచాకిరీ భరించలేక ఉత్పత్తి జాతులైన బహుజన శ్రామిక జాతులు ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిజాంనిరంకుశ ప్రభుత్వ రజాకార్లకు వ్యతిరేకంగా సాయుధ తిరుగుబాటు చేస్తే, అజెండాగా ఉండాల్సిన నాటి ప్రధాని నెహ్రూ, కేంద్ర హెూంమంత్రి పటేల్ నాయకత్వంలోని కేంద్ర సైన్యాలు నాలుగు వేల మంది బహుజన శ్రామిక జాతుల గెరిల్లా యోధుల హత్యలు చేశారని చెప్పారు. దాదాపు ముప్పై వేల మంది బహుజన శ్రామిక జాతుల మహిళలపై అత్యాచారాలు, నలభై వేలమంది కమ్యూనిస్టు ఉద్యమ అభిమానులను, కార్యకర్తలను నిర్బంధ కేంద్రాల్లో చిత్రహింసలు పెట్టారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని కేవలం సాయుధ రైతాంగం పోరాటంగానే చెప్పడమంటే చరిత్రను విస్మరించడమే అవుతుందన్నారు. నాటి తెలంగాణ సాయుధ పోరాటాన్ని బిజెపి మతోన్మాదానికి వాడుకోవాలని, ఉద్యమాన్ని రక్తపుటేరుల్లో ముంచి నిజాంకు రాజ్‌ప్రముఖ్ బిరుదును ప్రదానం చేసిన కాంగ్రెస్ పార్టీకి సెప్టెంబర్ 17 గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. కార్యక్రమంలో బిఎల్ పి జిల్లా అధ్యక్షురాలు సబ్బని లత, జిల్లా ఉపాధ్యక్షులు సాయి కాంబ్లె, బహుజన లెఫ్ట్ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గీతాంజలి, ప్రధాన కార్యదర్శి దండు జ్యోతి, నగర నాయకులు టి.రాజు, బహుజన శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ ఆశాబాయి, తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్యమేళా


వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

నవతెలంగాణ-ధర్పల్లి

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు డాక్టర్.సుశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరోగ్య మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. జిల్లా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కీళ్లు, ఎముకల వైద్యుడు మోహన్ రెడ్డి, మత్తు వైద్యురాలు సబహత్‌లతో ఆరోగ్య మేళా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇందులో కీళు, ఎముకలకు సంబం ధించిన 72 మందికి సాధారణ సమస్యల గురించి 84 మందికి మొత్తం 156 మందికి వైద్య పరీక్షలు నిర్వహిం చి రక్త పరీక్షలు చేసి వారికి కావాల్సిన మందులను ఉచితంగా ఇచ్చి తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఎవరికైనా ఎక్కువ ఇబ్బంది ఉంటే నిజామాబాద్ జనరల్ హాస్పిటల్‌కి వెళ్లి చూయించు కోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి కీళ్ల ఎముకల వైద్యుడు మోహన్ రెడ్డి, మత్తు వైద్యురాలు సబహత్, నర్సింగ్ ఆఫీసర్ అరుణ లత, సిబ్బంది భూలక్ష్మి, మురళి, పద్మసంతోష్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

16న తహసిల్ కార్యాలయాల ముందు నిరసనలు

- రైతు జేఏసీ నాయకుల పిలుపు

నవతెలంగాణ-ఆర్మూర్/కమ్మర్‌పల్లి

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఏకకాలంలో ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రూపాయలు రుణమాఫీ.. రెండు పంటలకు రైతు భరోసా 15వేల రూపాయలు యుద్ధ ప్రాతిపదికన అమలు చేయాలని. ఈనెల 16న డివిజన్ పరిధిలోగల త హసీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించాలని రైతు జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం కార్యాలయం కుమార్ నారాయణ భవన్‌లో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా నాయకులు.. ప్రభాకర్. లింగారెడ్డి, దేగామ్ యాదగౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఆరు గ్యారెంటీలను అందులో ప్రధానంగా ఏ రైతు అడగకముందే ఏకకాలంలో ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని.. రెండు పంటలకు కలిపి 15000 రూపాయలు రైతు భరోసా ఇస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 9 మాసాలు గడుస్తున్న రైతు భరోసాకు అతిలేదు.. గతి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు చేసిన రుణమాఫీ 40 నుండి 50 శాతం కూడా పూర్తి కాలేదని అన్నారు. అన్ని పంటలకు 500 రూపాయల బోనస్ ఇచ్చి, మాట నిలబెట్టుకుని యోచనే చేయడం లేదని అన్నారు.

గత నెల 24వ తేదీన ఆర్మూర్. బాల్కొండ. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాల రైతులు వేలాదిమంది పట్టణంలోని మామిడిపల్లి హైవే రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారన్నారు. ఈ నెల 15వ తేదీ లోపు ఎలాంటి షరతులు లేకుండా కుటుంబ నిర్ధారణ లేకుండా పాస్‌బుక్ ఉన్న ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని, 2 లక్షలకు పైగా అప్పు ఉన్న రైతులు పైనఅప్పు చెల్లిస్తే ఈ స్కీమ్ వర్తిస్తుందని ఆటంకపరచడం సరికాదని, బే శరత్తుగా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అన్ని పంటలకు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు బి దేవారం. ఆకుల గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : ఈనెల 16న తహసీల్దార్ కార్యాలయం ముందు నిర్వహించ తలపెట్టిన రైతు నిరసన కార్యక్రమానికి మండలంలోని రైతులు తరలిరావాలని రైతు జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన స్థానిక విలేకరుల సమావేశంలో రైతు జేఏసీ నాయకులు మాట్లాడారు. రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ అందించాలని,రైతు భరోసా డబ్బులు ఇవ్వాలని, వరికి రూ. 500 బోనస్ అమలుకు ఈ ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగినట్లు తెలిపారు. ఎలాంటి షరతులు లేకుండా రూ. రెండు లక్షలు రుణమాఫీ చేయాలని తీర్మానించారు. కాగా ఈనెల 15న ఆదివారం రోజు నిర్వహించ తలపెట్టిన వంట వార్పు కార్యక్రమాన్ని వినాయక నిమజ్జనం కారణంగా వాయిదా వేస్తున్నట్లు రైతు జేఏసీ నాయకులు తెలిపారు. సమావేశంలో రైతు జేఏసీ నాయకులు గడ్డం నర్సారెడ్డి, నల్ల మోహన్ రెడ్డి, సంత రాజేశ్వర్, బద్దం రాజశేఖర్, ఊట్నూరి బాలయ్య, రేంజర్ల మహేందర్, మల్కాయి రాజన్న, బషీర్ అశోక్, కొమ్ముల రాజన్న, మల్లేష్ యాదవ్, కొత్తపల్లి రఘు, రేగుంట దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

గిరిరాజ్ కాలేజీలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను

- రెగ్యులర్ కోర్సులుగా మార్చాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

గిరిరాజా కాలేజీలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ కోర్సులుగా మార్చాలని పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నిజామాబాద్ నగరంలో పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పూర్తిస్థాయిలో ట్యూషన్ ఫీజు చెల్లించకపోవడం వల్ల విద్యార్థుల పైన అదనపు ఆర్థిక భారం పడుతుందని, పీజీ విద్యార్థులకు సంవత్సరానికి 36వేలకు 20 వేలు మాత్రమే ట్యూషన్ ఫీజు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. డిగ్రీ విద్యార్థులకు కూడా పూర్తిస్థాయిలో కోర్స్ ఫీజు ప్రభుత్వం చెల్లించడం లేదని, ప్రభుత్వ గిరిరాజ్ డిగ్రీ, పీజీ అటానమాస్ కాలేజీకి బయట ప్రవేట్ కాలేజీకి ఎటువంటి తేడా లేదని అన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను వెంటనే రెగ్యులర్ కోర్సులుగా మార్చి ట్యూషన్ ఫీజు మొత్తం ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ నిధులను విడుదల చేయాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు వంశీ, విష్ణు, సిద్ధార్థ, సాయి, అభిరామ్, వంశీ కార్తీక్, తరుణ్, దశరథ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తుల వితరణ

నవతెలంగాణ-మాక్లూర్

ఆలూరు మండలంలోని కల్లెడ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు క్రీడా దుస్తులను యూత్ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం అందజేశారు. కల్లెడ గ్రామానికి చెందిన యువసేన యూత్ సభ్యులు వారి మిత్రుడు కీర్తిశేషులు రవి జ్ఞాపకార్థం 60 జతలు, మాజీ ఉపసర్పంచ్ పి. మనీష్ గౌడ్ 10 జతల క్రీడా దుస్తులు, బాపూజీ యూత్ వారు మిత్రుడు కీర్తిశేషులు ఒడ్డెన్న జ్ఞాపకార్థం 20 జతల క్రీడా దుస్తులు, టార్గెట్ యూత్ కల్లెడ వారు 20 జతల క్రీడా దుస్తులను వితరణ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రామోజీ నాగరాజు, పీఈటీ సురేందర్, యువసేన, బాపూజీ యూత్ టార్గెట్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు క్రీడాదుస్తులు అందజేసిన పలువురు

గుంతలను పూడ్చిన యువకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండలంలోని సంస్థాన్ సిర్నపల్లి గ్రామంలోని గడి వాడ కాలనీకి చెందిన పలువురు యువకులు ముందుకు వచ్చి తమ స్వంత డబ్బు లు పెట్టుకుని గ్రామ శివారులోని బ్రిడ్జి వద్ద సిమెంట్ బస్తాలు తీసుకుని వచ్చి గుంతలను స్వచ్ఛందంగా పూడ్చివేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాన దారులు రాకపోకలు సాగించే సమయంలో పెద్ద గుంతలు పడడంతో మహిళలకు, గర్భిణులకు ఇబ్బందులు అవుతున్నా యనే సదు ద్దేశంతో గడి వాడ కాలనీకి చెందిన యువకులం ముందుకు వచ్చి గుంతలను పూడ్చివేసినట్లు తెలిపారు. ఎవరో వస్తారు.. ఏదో చేస్తారని చూడ కుండా తమవంతుగా గ్రామానికి వచ్చే రహదారికి గుంతలను లేకుండా చేసిన ట్లు మహమ్మద్ జాహిద్ వివరించారు. పలువురు వీరు చేసిన కృషిని అభినం దించారు. వీరు ఎందరికో ఆదర్శంగా నిలిచారు. కార్యక్రమంలో మొహమ్మద్ జాహిద్, మహమ్మద్ ఇస్మాయిల్ ,ఎలక్ట్రిషన్ రాజు, శేఖర్, ఫర్హాన్ ఉన్నారు

పరిశుభ్రత పాటించాలి

వసతిగృహాలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

నవతెలంగాణ-ఆర్మూర్

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు .పట్టణంలోని మూడు హాస్టల్స్ ని శనివారం మున్సిపల్ కమిషనర్ రాజు సందర్శించారు. ఎస్సీ గర్ల్స్ హాస్టల్, జూనియర్ కాలేజి పక్కన, ఎస్సీ బాయ్స్ హాస్టల్, ఎస్సీ గర్ల్స్ హాస్టల్ ఏరియా హాస్పిటల్ దగ్గర పరిశీలించారు. హాజరు పట్టిక, ఇతర రిజిస్టర్లు అటెండెన్స్, మెనూ ప్రకారం భోజనం, ఇతర సౌకర్యాలు తాగునీటి సౌకర్యం పరిశీలించారు. మెనూ ప్రకారం రుచికరమైన భోజనం ఇవ్వాలని సూచించారు. టాయిలెట్స్ ఎప్పటికప్పుడు శుభ్రం చేయించుకోవాలని సూచించారు.

పట్టణంలోస్వచ్ఛతాహి సేవా కార్యక్రమం..

స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ రాజు, ఎస్సీ బాలికల హాస్టల్, ఎస్టి బాలుర హాస్టల్‌తో శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ స్వచ్ఛత హిసేవా కార్యక్రమంలో పాల్గొని చుట్టుపక్కల ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి ప్లాస్టిక్‌ను వాడకుండా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. కార్యక్రమంలో ఈనెల17 నుండి అక్టోబర్ 1 వరకు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, పర్యావరణ ఇంజనీర్ పూర్ణమౌళి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

వినాయకుడిని దర్శించుకున్న మానాల

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలో వింగ్స్ యూత్, గంగపుత్ర గణేష్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపాలను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన్ను నిర్వాహకులు కండువాలతో సత్కరించారు. అనంతరం ఆయా మండపల వద్ద నిర్వహించిన అన్న సంతర్పణ కార్యక్రమంలో మోహన్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి, నాయకులు వుట్నూర్ ప్రదీప్, నిమ్మ రాజేంద్ర ప్రసాద్, నూకల బుచ్చి మల్లయ్య, క్యాతం గంగారెడ్డి, రిత్విక్, సుంకరి గంగాధర్, నర్సయ్య పాల్గొన్నారు

డ్యూయల్ డెస్క్ బెంచీల వితరణ

నవతెలంగాణ ఆర్మూర్

ప్రముఖ వ్యాపారవేత్త ఏనుగు దయానంద్ రెడ్డి గారు(చిట్టా పూర్ వాస్తవ్యులు) మండలంలోని గోవింద్ పెట్ పాఠశాల విద్యార్థులకు 15 డ్యూయల్ డెస్క్ బెంచీలను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా హాజరైన గ్రామాభివృద్ధి కమిటి సభ్యులు, సహకారసంఘ చైర్మన్, మాజీ ఎంపీటీసీ, సర్పంచ్, ప్రధానోపాధ్యాయులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, దయానంద్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

50 వసంతాల సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-ధర్పల్లి

ఈనెల 30న హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ(ఓయూ) ఠాగూర్ ఆడిటోరియంలో పిడిఎస్‌యూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగే 50 వసంతాల సభను జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి ఆర్ . రమేష్, పి డి యస్ యూ నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్. అనిల్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఐర్పల్లి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో శనివారం పిడియస్‌యూ ఆర్మూర్ డివిజన్ కమిటీ సభ్యులు కె .అశిష్ అధ్యక్షతన పీడీఎస్‌యూ 50 వసంతాల సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిడి యస్ యూ 50 యేండ్ల ఉద్యమ ప్రస్థానంలో ఉద్యమాన్ని సమీక్షించుకుంటూ భవిష్యత్ ఉద్యమ కర్తవ్యాల వెలుగులో శాస్త్ర విద్య సాధన లక్ష్యంగా విద్యార్థి హక్కులకై కొట్లాడుతుందని వారు తెలిపారు. అధిక ఫీజులకు వ్యతిరేకంగా, కుల వివక్షత, మహిళలపై దాడులు, సంక్షేమ హాస్టల్స్ సమస్యలు, పెండింగ్ స్కాలర్షిప్ల ఇంజనీరింగ్ విద్యార్థులు, యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేపట్టిందని వారు తెలిపారు. భారీ బహిరంగకు సభకు విద్యార్థులు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు ఆర్ . దామోదర్, జి . సాయరెడ్డి, పిడియస్‌యూ నాయకులు అర్చన, మనోజ్ఞా, తేజశ్రీని, రాజేశ్వరి, రాణి, స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

హెచ్చరిక బోర్డు ఏర్పాటు


బోర్డును ఏర్పాటు చేసిన దృశ్యం

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలోని ప్రధాన రోడ్డు పక్కన గల కాలువ వద్ద చికెన్, మటన్‌ల వ్యర్థాలను వేసినట్లయితే వారిపై రూ.500 నుంచి 5000 రూపాయల జరిమానా విధించనున్నట్టు గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేందర్ రావు పేర్కొన్నారు. మంగళవారం హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయించారు. వ్యర్థ పదార్థాలు తీసుకువచ్చి రోడ్డు పక్కన వేయడంతో దుర్గంధం ఏర్పడి కుక్కలు, పందులకు నిలయంగా మారడంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. చెత్తచెదారాన్ని తొలగించి ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు.

విజయసాయి లాబరేటరీస్‌లో లడ్డూ వేలం


లడ్డు దక్కించుకున్న హెచ్‌ఓడి జనార్థన్

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని జంగంపల్లి గ్రామ శివారులో ఉన్న విజయసాయి లాబరేటరీ కెమికల్ కంపెనీలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి నిమజ్జన సమయంలో విశిష్ట పూజలు అందుకున్న లడ్డును వేలంపాట నిర్వహించారు. కంపెనీకి చెందిన ప్రొడక్షన్ డాక్యుమెంట్ మేనేజర్ హెచ్‌ఓడి జనార్థన్ 32వేలకు దక్కించుకున్నారు. అనంతరం గణేష్ విగ్రహాన్ని జంగంపల్లి చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో విజయసాయి కంపెనీ యాజమాన్యం, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మరోసారి ప్రజాపాలన

- 17 నుంచి పది రోజులు నిర్వహణ
- రేషన్ కార్డులు, ఆరోగ్య కార్డులకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-నిజాంసాగర్

ప్రభుత్వ పథకాల అమలు కోసం మరోసారి ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17వ తేదీ నుంచి పది రోజులపాటు చేపట్టాలని భావించింది. ప్రభుత్వం రెండో విడత ప్రజాపాలనకు కార్యచరణ సిద్ధం చేస్తుంది. ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహిస్తామని ఇదివరకు ప్రకటించిన ప్రభుత్వం చెప్పినట్లుగానే వచ్చే నెలలో పది రోజుల పాటు గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమాలను చేపట్టాలని అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం కొలువు తీరగానే గత ఏడాది డిసెంబర్ 28 నుంచి ఈ ఏడాది జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలన కార్యక్రమాలు చేపట్టింది. ఇందులో ఆరు గ్యారెంటీ పథకాలకు ఒకే దరఖాస్తు రూపంలో స్వీకరించారు. ఆల్ గ్యారెంటీల్లో భాగంగా మహాలక్ష్మి, వంట గ్యాస్, రైతు భరోసా, కౌలు రైతులు, ఇండ్లు, వ్యవసాయ కూలీలు, 250 గజాల ఇంటి స్థలాలు, ఉద్యమకారులు, గృహజ్యోతి, వికలాంగ పింఛన్లు, ఇతర పింఛన్ల కోసం ప్రభుత్వం దరఖాస్తుల స్వీకరించిన సంగతి తెలిసిందే. ఇప్పటివరకు మండలంలో ఆయ పథకాల కోసం ఇంచుమించుగా 12500 దరఖాస్తులు వచ్చాయి. ఆరు గ్యారెంటీలో భాగంగా ప్రభుత్వం ఇప్పటికే కొన్ని పథకాలను అమలు చేస్తుండగా మిగతా వాటి అమలు కోసం కార్యచరణ రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది.

ఎదురుచూస్తున్న అనేక ఎండ్లకు మోక్షం లభిస్తుంది..

మండలంలో వేలాదిమంది కుటుంబాలకు రేషన్ కార్డు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ప్రభుత్వం రేషన్ కార్డు ప్రతిపాదికన పథకాలు అమలు చేస్తుండడంతో అనేకమంది అర్హులైన పేదలు ఈ కార్డు లేకపోవడంతో ప్రభుత్వ ప్రయోజనాలకు దూరమవుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన కొత్తలో తెలంగాణ పేరుమీద జారీ చేసిన అప్పటి ప్రభుత్వం తదనంతరం ఈ కార్డుల జారీని పూర్తిగా విస్మరించింది. రేషన్ కార్డులు జారీ చేస్తామని పలుమార్లు ప్రకటించిన కార్యరూపం దాల్చలేదు. దీంతో గత పదేళ్లుగా ఉమ్మడి కుటుంబాల నుంచి అనేక జంటలు విడిపోయి పిల్లలతో వేరువేరుగా జీవనం సాగిస్తున్నారు. కానీ వీరికి రేషన్ కార్డు లేకపోవడంతో ఆరోగ్య శ్రీ వంటి చికిత్సలు పక్కన పెడితే కనీసం రోజువారిగా తినే బియ్యం కూడా బయట మార్కెట్లో కొనుగోలు చేయాల్సి వస్తుందని వారు వాపోతున్నారు. తాజాగా కొత్త ప్రభుత్వం రేషన్ కార్డుల జారీపై ప్రకటన చేయడంతో అర్హులైన అందరిలో ఆనందం వ్యక్తం అవుతోంది. ఇప్పటికే మండలంలో నిర్వహించిన ప్రజాపాలనలో తెల్ల కాగితాలపై వేల సంఖ్యలో లబ్ధిదారులు రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేశారు.

స్వప్నలోక్‌లో ఘనంగా కుంకుమ పూజలు

- హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్


కుంకుమ పూజలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి పట్టణంలోని దేవునిపల్లిలో గల స్వప్నలోక్ కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్వప్నలోక్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా లక్ష పుష్పార్చన, సహస్ర దీపాలంకరణ మహోత్సవం, 108 రకాల ప్రసాద మహానైవేద్యం, భజన కార్యక్రమం, కుంకుమార్చన, అన్నప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుంకుమపూజ కార్యక్రమానికి కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్‌రెడ్డి, 12 వ వార్డు కౌన్సిలర్ గోదావరి స్వామి హాజరై వినాయకునికి పూజలు నిర్వహించి, అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్వప్నలోక్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడకల గోవర్ధన్ రాజ్, ఉపాధ్యక్షుడు పసులాది రాజు, కార్యదర్శి మాలావత్ దశరథ్, కోశాధికారి వజీర్ మారుతి రావు, ఎస్పీఆర్ స్కూల్ యాజమాన్యం కొమిరెడ్డి మారుతి, స్వప్నలోక్ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు, కొవ్వూరి వెంకటేశ్వర శర్మ, శ్రీ హర్ష పంతులు, కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వినాయక విగ్రహాల నిమజ్జనానికి జెండా ఊపి క్రేయిన్లను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్


క్రేయిన్లను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి మున్సిపల్‌లో వినాయక విగ్రహాల నిమగ్నానికై క్రేన్లను మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్‌రెడ్డి శనివారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వ రాష్ట్ర సలహాదారులు మొహమ్మద్ అలీ షబ్బీర్ సూచన మేరకు వినాయక నిమజ్జనం సందర్భంగా క్రేన్లను ఉపయోగించాలని సూచించడంతో క్రేన్లను ప్రారంభించినట్టు తెలిపారు. విలీన గ్రామాల్లో గణేష్ నిమజ్జనానికి క్రేన్లను ఏర్పాటు చేశామని వివరించారు. భారీ విగ్రహాలను క్రేన్ల సహాయంతో చెరువులలో నిమగ్నం ప్రశాంత వాతావరణంలో పండగలా జరుపుకోవాలని గణేష్ మండపాల నిర్వాహకులకు, పట్టణ ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో సత్తాచాటిన మహిళ డిగ్రీ కళాశాల


క్రీడల్లో గెలుపొందిన మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు

నవతెలంగాణ-సదాశివనగర్

కామారెడ్డి డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ అసోసియేషన్ డిస్ట్రిక్ట్ లెవెల్ జూనియర్ సెలక్షన్స్ అండర్ -20 విభాగంలో జరిగిన క్రీడల్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల (మర్కల్)- కామారెడ్డి విద్యార్థులు సత్తా చాటారు. ఈ క్రీడల్లో భాగంగా కళాశాలకు చెందిన విద్యార్థులు పదమూడు పతకాలు కైవసం చేసుకొన్నారు. ఇందులో ఆరు బంగారు పతకాలు, నాలుగు వెండి పతకాలు, మూడు కాంస్య పతకాలు ఉన్నాయి. వంద మీటర్ల పరుగులో ఎమ్.అమృత గోల్డ్ మెడల్‌ను, ఆర్.అనూష సిల్వర్ మెడల్, రెండు వందల మీటర్ల పరుగు పందెంలో పి.కృష్ణవేణి గోల్డ్ మెడల్, డి.కృష్ణవేణి బ్రాంజ్ మెడల్, పదిహేను వందల మీటర్ల పరుగు పందెంలో సి.హెచ్.భారతి గోల్డ్ మెడల్, బి.మానస సిల్వర్ మెడల్, షాట్‌పుట్‌లో బి.హిందుమతి గోల్డ్ మెడల్, బి.మానస బ్రాంజ్ మెడల్, లాంగ్ జంప్‌లో ఎమ్.గాయత్రి గోల్డ్ మెడల్, బి.నిర్మల సిల్వర్ మెడల్, ఎమ్.నవనీత బ్రాంజ్ మెడల్, జావెలిన్ త్రో లో ఎమ్. నవనీత గోల్డ్ మెడల్, కే విజయశాంతి సిల్వర్ మెడల్ సాధించి కళాశాల సత్తాచాటారు. పి.కృష్ణవేణి, ఎమ్.గాయత్రి స్టేట్ లెవెల్ టోర్నమెంట్‌కి సెలెక్ట్ కావడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. విద్యార్థుల్లో ఉన్న ఇంతటి ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్సహించిన కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అయిన రమాదేవిని, ఈ పోటీల్లో ఇన్ని పతకాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ డాక్టర్ సి.శోభారాణి, వైస్ ప్రిన్సిపల్స్ ఉదయిని, శ్రావణి, అధ్యాపక బృందంతోటి విద్యార్థులు అభినందించారు.

ఘనంగా హిందీ భాషా దినోత్సవం

- ఉపాధ్యాయునికి సన్మానం


ఉపాధ్యాయుడిని సన్మానించిన పలువురు

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ బోధించే ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో హిందీ పండితులను ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి సన్మానించారు. మండలంలోని ఏఆర్పీ క్యాంప్ ఉన్నత పాఠశాలలో హిందీ సబ్జెక్ట్ బోధించే శివానందం ఉపాధ్యాయుడిని పాఠశాల ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు రమేష్‌తో పాటు మహా ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల బాలబాలికలు భాషలపై పట్టు సాధించాలని ప్రధానోపాధ్యాయులు రమేష్ తెలిపారు. హిందీ భాషను జాతీయ భాషగా కేంద్ర ప్రభుత్వం గుర్తించి సముచిత న్యాయం చేసిందన్నారు. హిందీ పండితులు శివానందం మాట్లాడుతూ.. హిందీ భాష ప్రాముఖ్యతను బాల బాలికలకు వివరించారు. త్రిభాష అయిన తెలుగు, హిందీ, ఆంగ్లం (ఇంగ్లీష్), భాషలు నేర్చుకుంటే పాఠశాల బాలబాలికల భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం హిందీ పండితులు శివానందమును పాఠశాల యాజమాన్యం సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, సురేందర్‌గౌడ్, సాయిలు, రమేష్, సౌజన్య, స్రవంతి, భూషణ్, రమేష్, రాజేశ్వర్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

నాసిరకపు రేషన్ బియ్యం



నవతెలంగాణ-మద్నూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద ప్రజలకు ప్రతినెల రేషన్ షాపుల ద్వారా బియ్యం పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. కానీ ఆ బియ్యంలో పురుగులు, రాళ్ల వస్తున్నాయి. దాంతో రేషన్ వినియోగదారులు పురుగుల బియ్యం పంపిణీ గురించి జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మీకాంతారావు దృష్టికి వెళ్లాలని వినియోగదారులు నవతెలంగాణ ఎదుట వాపోయారు. శనివారం మద్నూర్ మండల కేంద్రంలోని పవన్ రేషన్ డీలర్ షాపులో బియ్యం పూర్తిగా నాసిరకం ఉండటం పురుగులు అలాగే దుమ్ము ధూళి ఎరుపు రంగు మారిన బియ్యం పంపిణీ చేపట్టారు. ఆ బియ్యం నాసిరకంగా తినలేని పరిస్థితి ఉన్నదని వివరించారు. నాసిరకం పురుగుల బియ్యం గురించి రేషన్ డీలర్ పవన్‌ను నవతెలంగాణ వివరణ కోరగా.. 'సార్ మేం ఏం చేయలేం. ఎక్కడో పెద్దపల్లి నుండి రేషన్ షాప్‌కు బియ్యం దిగుమతి అయ్యాయి. బియ్యం బీద ప్రజలు తినలేని విధంగా ఉన్నాయి.' అని తెలిపారు. ఈ విషయాన్ని నవతెలంగాణ తహసీల్దార్ ఎండి ముజీబ్ దృష్టికి తీసుకువెళ్లగా రేషన్ షాపులో నాసిరకం బియ్యం, పురుగుల బియ్యం వచ్చినట్లు తమ దృష్టికి తీసుకువచ్చినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ అలాంటి బియ్యం వినియోగదారులకు పంపిణీ జరగకుండా వాటిని వాపాసు పంపించి మంచి బియ్యం సరఫరా కావడానికి చర్యలు తీసుకుంటానని తహసీల్దార్ వివరించారు.


రేషన్ బియ్యం పంపిణీ (ఇన్‌సెట్లో బియ్యంలో పురుగులు)

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చిల్లర రాజకీయం మానుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తలారి ప్రభాకర్

నవతెలంగాణ-కామారెడ్డి

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చిల్లర రాజకీయాలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తలారి ప్రభాకర్ అన్నారు. శనివారం బీబీపేట్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అగ్గిపెట్టె హరీష్‌రావు మాటలు వింటుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని తెలిపారు. 'మీ ఎమ్మెల్యేలను అదుపులో ఉంచుకోలేని మీరు మా గురించి మాట్లాడతారా?' అంటూ మండిపడ్డారు. అహంభావంతో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మాట్లాడిన మాటలను మీరు ఎలా సమర్థించుకుంటున్నారో ఒకసారి ఆలోచించాలని సూచించారు. మీ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఉన్న శాంతి భద్రతల గురించి ఎప్పుడైనా మాట్లాడారా ! బ్రాండ్ ఇమేజ్‌ని దెబ్బ తీసే కుట్ర చేస్తున్నదే మీరు కదా అన్నారు. మీ ఎమ్మెల్యేలు ఇకపై ప్రజా సమస్యలపై పోరాడండి కానీ ఇలా చిల్లర రాజకీయాలు చేయవద్దని ఆయన హెచ్చరించారు.

ఎడపల్లిలో అన్నదానం


అన్నదానం చేస్తున్న పలువురు

నవతెలంగాణ-ఎడపల్లి

నేటి యువత ఆధ్యాత్మిక భక్తితో పాటు సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని ఇతరులకు ఆదర్శంగా ఉండాలని జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు రజిత ఎల్లయ్య యాదవ్, ఎడపల్లి మాజీ సర్పంచ్ మానికొల్ల ఎల్లయ్య యాదవ్ అన్నారు. నయాబాదిలోగల నవయుగ గణేష్ మండలి వద్ద జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు రజిత ఎల్లయ్య యాదవ్ దంపతుల కుమార్తె జన్మదినం సందర్భంగా, అలాగే గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షురాలు రజిత ఎల్లయ్య యాదవ్ అన్నప్రసాద, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. నేటి యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని ప్రజల మన్ననలను పొందాలన్నారు. మహిళా భక్తులు యువకులు గ్రామ పెద్దలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. నవయుగ గణేష్ మండపంలో వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మనిషారెడ్డి, మాజీ సర్పంచులు ఆకుల శ్రీనివాస్, బ్రాహ్మణపల్లి సాయిరెడ్డి, జైతాపూర్ సహకార సంఘం అధ్యక్షులు, బోధన్ ఏఎంసి డైరెక్టర్ కరటూరి సత్యనారాయణ, ఎడపల్లి జీపీ మాజీ 14వ వార్డు సభ్యురాలు రాణి సదానందం, యువకులు మహిళలు కాలనీవాసులు, మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్త తీసుకోవాలి


మాట్లాడుతున్న మండల పర్యవేక్షకురాలు విజయ రాణి

నవతెలంగాణ-ఎడపల్లి

చిన్నారి పిల్లల పట్ల తగుజాగ్రత్తలు తీసుకోవాలని, వారి ఆరోగ్యం విషయంలో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఐసిడిఎస్ బోధన్ ప్రాజెక్ట్ ఎడపల్లి మండల పర్యవేక్షకురాలు విజయ రాణి అన్నారు. శనివారం పోషణ మాసోత్సవాల్లో భాగంగా ఎడపల్లి మండలంలోని బాపూనగర్ అంగన్వాడీ కేంద్రంలో విహెచ్ఎస్ఎన్‌డి కార్యక్రమాలను నిర్వహించారు. కేంద్రంలో పిల్లల బరువులను, కొలిచారు. తక్కువగా ఉన్న బాల బాధితులను గుర్తించి వారికి నాణ్యమైన పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలని తల్లిదండ్రులకు, ఇటు అంగన్వాడి ఉపాధ్యాయులకు సూచించారు. గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు సూచనలు చేశారు. (గోరువెచ్చని) కాచి చల్లార్చిన మంచినీటిని తాగాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు స్వప్న, ఆరోగ్య వైద్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, గర్భిణీ మహిళలు చిన్నారి బాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.

గుంతలను పూడ్చండి


మాట్లాడుతున్న గ్రామ యువకులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని వీరన్నగుట్ట గ్రామంలోని గణేష్ నిమజ్జన రోడ్డు మ్యాప్‌లో పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయని వాటిని పూడ్చడానికి గ్రామపంచాయతీ సిబ్బంది చర్యలు తీసుకోవాలని గ్రామ యువత కోరారు. ప్రతి సంవత్సరం గ్రామంలోని ప్రధాన రోడ్డుగుండా రోడ్డు మ్యాప్ ఉండగా రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వినాయక శోభాయాత్రకు ఆటంకం కలిగే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. మంగళవారం శోభాయాత్ర ఉన్నందున అందుకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా యధావిధిగా వెళ్లేలా పంచాయతీ సిబ్బంది చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో జాదవ్ రాజు, ఆలయ కమిటీ చైర్మన్ శంకర్, చిన్ను, మహేష్, మధుకర్, దేవేందర్, సాయికరణ్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

లడ్డు ప్రసాదం పంపిణీ

నవతెలంగాణ-పొతంగల్

మండలంలోని అన్ని వినాయక మండపాలకు, వినాయక చవితి పండుగ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు యెండల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో లడ్డూ ప్రసాదాన్ని శనివారం పంపిణీ చేశారు.

ఓం శ్రీ సాయి గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రమైన రెంజల్ ఓం శ్రీ సాయి గణేష్ మండలి ఆధ్వర్యంలో కాలనీవాసులు అన్నదాన కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. కార్యక్రమంలో స్థానిక కాలనీపెద్దలు మమ్మాయి నాగరాజ్, జి.శ్రీనివాస్, సందీప్, మనీష్, బంటి, పోశెట్టి, కిరణ్, నరేందర్, సంజయ్, వరుణ్, సర్వేష్ తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను ఎంపీఓ రఫీ హైమద్ శనివారం స్టాక్ వివరాలను తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాలల్లోని పిల్లల వివరాలు, స్టాకు వివరాలను లిఖితపూర్వకంగా ఆయన సేకరించారు.


బాలికల పాఠశాలను తనిఖీ చేస్తున్న ఎంపీఓ

ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన తహసీల్దార్


రికార్డులను పరిశీలిస్తున్న తహసీల్దార్

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రమైన రెంజల్ ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని తహసీల్దార్ శ్రావణ్ కుమార్, ఎమ్మార్ఐ రవి కుమార్ తనిఖీ చేశారు. వసతి గృహంలోని మరుగుదొడ్లు, బాత్రూంలను వారు పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని హాస్టల్ వార్డెన్ శ్రీకాంత్‌కు సూచించారు. విద్యార్థులు చదువులపై ప్రత్యేక దృష్టిని సాధించాలని ఆయన అన్నారు. స్టాకు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయన వెంట హాస్టల్ వార్డెన్ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

నేడు మహా అన్నప్రసాదం


నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రంలోని రథం గల్లీలోని శ్రీ లక్ష్మీ నారాయణ ఆలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన శ్రీ శెట్కరి గణేష్ మండపం వద్ద ఆదివారం ఉదయం 10 నుంచి మహా అన్నప్రసాదం ప్రారంభమవుతుందని దీంతోపాటు రాత్రి 7 గంటల సమయంలో నుండి గణేష్ లడ్డూ, శాలువా, సేపులు, ఈ మూడు రకాల వేలంపాట కార్యక్రమం ఉంటుందని గ్రామ ప్రజలు అన్న ప్రసాదంలో అలాగే లడ్డు శాలువా సేపుల వేలంపాటలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను సందర్శించిన నోడల్ అధికారి

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను మండల నోడల్ అధికారి, రెంజల్ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట ఆంజనేయులు శనివారం సందర్శించి రికార్డులను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని వసతి గృహాలలో అధికారులు పర్యటించి వివరాలను సేకరించారు. ఆయన వెంట పాఠశాల నిర్వాహకురాలు శ్యామల, సుజాత తదితరులున్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న నోడల్ అధికారి

ప్రిన్సిపాల్‌ను కలిసిన రెయిన్‌బో పాఠశాల ప్రధానోపాధ్యాయులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని తెలంగాణ రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్ గంగాశంకర్ బాధ్యతలను చేపట్టగా.. రెంజల్ మండల కేంద్రంలోని రెయిన్‌బో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండలి రాజేశ్వర్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు.

మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ పత్రాలు అందజేత


మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ పత్రాలు అందుకున్న లబ్ధిదారులు

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మి మహాలక్ష్మి పథకంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తున్న గ్యాస్ సబ్సిడీ పత్రాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారికి గ్యాస్ సబ్సిడీ అందజేస్తున్నందున గ్రామంలో సబ్సిడీ పత్రాలను అందజేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీ నాయకులు, సొసైటీ చైర్మన్ రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నలంద పాఠశాలలో ఘనంగా ఫుడ్‌ఫెస్ట్

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి నలంద ప్రీ స్కూల్ లో శనివారంఫుడ్ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించారు. ప్రీస్కూల్ విద్యార్థులు అనేక రకాల రుచికర ఆహార పదార్థాలను తయారు చేసి తీసుకువచ్చారు. ఆ పదార్థాలను ఉపాధ్యాయులకు, విద్యార్థులకు రుచి చూయించారు. ఈ ప్రోగ్రాంలో రుచికరమైన భోజనాలు తయారు చేసిన విద్యార్థులకు మొదటి ముగ్గురు విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.


వివిధ రకాల వంటకాలను తయారుచేసిన విద్యార్థులు

మిలాద్-ఉన్-నబీ సందర్భంగా దారి మళ్లింపు

- సహాయక కమిషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ నారాయణ

నవతెలంగాణ-కంఠేశ్వర్

మిలాద్-ఉన్-నబీ సందర్భంగా జిల్లాలో దారి మళ్లింపు(ట్రాఫిక్ ఆంక్షలు) చర్యలు చేపట్టడం జరిగిందని నిజామాబాద్ సహాయక కమిషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ నారాయణ తెలిపారు. శనివారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం ప్రకటన విడుదల చేశారు. నిజామాబాద్ నగర ప్రజలకు దారిమళ్లింపు మార్గాలను గమనించాలని తెలిపారు. 16న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు బోధన్ వైపు నుంచి వచ్చే వాహనాలు అర్సపల్లి చౌరస్తా, అర్సపల్లి రైల్వే గేట్, న్యూ కలెక్టరేట్, కాలూర్ చౌరస్తా, ఖాజా హెూటల్, బైపాస్, ఎన్టీఆర్ చౌరస్తా మీదుగా ఆర్టీసీ బస్టాండ్ చేరుకోవాలని సూచించారు. బోధన్ వైపు వెళ్లు వాహనాలు ఆర్టీసీ బస్టాండ్, రైల్వే ఫ్లై ఓవర్, శివాజీ చౌక్, నిజాం కాలనీ, అర్సపల్లి రైల్వే గేట్ మీదుగా బోధన్ వైపు వెళ్లాలని తెలియజేశారు. నగర ప్రజలు ఇట్టి విషయాన్ని గమనిస్తూ ట్రాఫిక్ పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

పౌరసరఫరాల అధికారికి శుభాకాంక్షలు తెలిపిన మాయావార్ రాజేశ్వర్

నవతెలంగాణ-నిజామాబాద్

నిజామాబాద్ జిల్లా నూతన జిల్లా పౌరసర పరాల అధికారిగా పదవి బాధ్యతలు స్వీకరించిన గౌరవ డిఎస్ఓ అరవింద రెడ్డికి నిజామాబాద్ జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం చైర్మన్ మాయ వార్ రాజేశ్వర్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. డిఎస్ఓకు పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



హిందీ భాషలో ప్రావీణ్యం సంపాదించుకోవాలి


ఆర్మూర్ :లిల్లీపుట్‌లో...

నవతెలంగాణ- ఆర్మూర్/ముప్కాల్

పెర్కిట్‌లోని కాంతి హైస్కూల్లో హిందీ దివస్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలను , ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఉత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి బహుమతులను ప్రిన్సిపల్ కాంతి గంగా రెడ్డి అందజేశారు. ప్రిన్సిపల్ కాంతి గంగారెడ్డి మాట్లాడుతూ.. జాతీయ భాష హిందీని నేర్చుకొని సంభాషిస్తూ మంచి ప్రావీణ్యత సంపాదించుకోవాలని తెఉతెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ శశాంక్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లిల్లీపుట్‌లో..

పట్టణంలోని లిల్లీపుట్ పాఠశాలలో హిందీ దివస్ సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. హిందీ డాన్స్ హిందీ పాటలతో విద్యార్థులందరూ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా హిందీ టీచర్ సృజన మాట్లాడుతూ హిందీ భాష అందరూ నేర్చుకోవాలని, అది మనకు భవిష్యత్తులో ఎంతో గానే ఉపయోగపడుతుందని విద్యార్థులకు తెలిపారు. కరస్పాండెంట్ రామకృష్ణ మాట్లాడుతూ హిందీ భాష యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు అంతేకాకుండా హిందీ మన జాతీయ భాష అని 1949లో ప్రభుత్వం అధికార భాషగా ప్రకటించిందని అప్పటినుండి మనము సెప్టెంబర్ 14న హిందీ దివస్ వేడుక చేసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో హిందీ బోధిస్తున్న టీచర్లను కరస్పాండెంట్ రామకృష్ణ, ప్రిన్సిపల్ దాసు సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముప్కాల్ : ముప్కాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయులు గంగారాం అధ్యక్షన జాతీయ హిందీ దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. హిందీ ఉపాధ్యాయులైన ఇందిర, అనసూయలను ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాలుగు సెల్ ఫోన్లు అందజేత

నవతెలంగాణ-మాక్లూర్

గతంలో పోగొట్టుకున్న నాలుగు సెల్ ఫోన్లను సిఇఐఆర్ పోర్టల్ సహాయంతోగుర్తించి బాధితులకు శనివారం అందజేసినట్టు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన షబ్బీర్, బొంకంపల్లి గ్రామానికి చెందిన సుమలత, అమ్రద్ తాండకు చెందిన బాలాజీ, బోర్గం గ్రామానికి చెందిన మోహన్‌కు సెల్‌ఫోన్లు అందజేశమన్నారు.

కార్మికులను పర్మినెంట్ చేయాలి

30న చలో హైదరాబాద్ :ఐఎఫ్టియు


నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

కార్మికుల కనీస వేతనం 26 వేలు, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్, కార్మికుల పర్మనెంట్ చేయాలి రాష్ట్ర కమిటీలు పిలుపునిచ్చింది. శనివారం సెప్టెంబర్ 30న చలో హైదరాబాద్ పోస్టర్లను ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల విక్రయాన్ని ఆపాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయడం సాధ్యం కాదని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని, గ్రామపంచాయతీ, మున్సిపల్, విద్యుత్ మిషన్ భగీరథ విద్య వైద్య రంగాల్లో పనిచేస్తున్న వారందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని పేర్కొన్నారు. డిమాండ్లతో 2024 సెప్టెంబర్ 30న చలో హైదరాబాద్‌కు ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీలు పిలుపునిచ్చాయని, పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసు తెలిపారు. దాసు మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ ప్రభుత్వం స్వదేశీ దేశభక్తి ముసుగులో ప్రభుత్వ రంగ సంస్థలను ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు ఆదాని అంబానీకి అమ్మి వేస్తుందని ఆయన అన్నారు. బీడీ కార్మికులకు కనీస వేతన జీవోను విడుదల చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత పథకం కింద హామీ ఇచ్చిన ప్రకారం నెలకు రూ.4000 పెన్షన్ వెంటనే ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో 75 షెడ్యూల్ రంగాల కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం జీవోను విడుదల చేయాలని మోటారు, హమాలి తదితర రంగాలకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 30న ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాలు ప్రధాన వక్తగా ప్రొఫెసర్ హరగోపాల్, ఐఎఫ్టియు జాతీయ అధ్యక్షులు ఎస్ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్, బి ప్రదీప్, ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శులు ఎం.శ్రీనివాస్ ఆర్ జనార్ధన్, నాయకులు రాసోద్దిన్ పాల్గొని ప్రసంగిస్తారని దాసు తెలిపారు. కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని దాసు కోరారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు సూర్య శివాజీ, శివకుమార్, నీలం సాయి బాబా, దాల్మల్‌కి పోశెట్టి, మోహన్, భారతి, పద్మ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలో బషీరాబాద్ గ్రామంలో ఐదుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజు మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను శనివారం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి ఆధ్వర్యంలో నాయకులు లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పడగల ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కస్తూరి శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.


చెక్కు అందజేస్తున్న నాయకులు

డెంగ్యూ నియంత్రణలో నిర్లక్ష్యం చేయొద్దు

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ రాజశ్రీ
- సీజనల్ వ్యాధులపై సమీక్ష

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై మలేరియా సబ్ యూనిట్ అధికారులు, నోడల్ సూపర్వైజర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, బ్రీడింగ్ చెక్కర్స్ సిబ్బందితో సమీక్ష సమావేశం శనివారం పిఓడిటి వద్ద నిర్వహించినట్టు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ రాజశ్రీ తెలిపారు. జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా ప్రతి ఆశా కార్యకర్త, ఏఎన్ఎం, సూపర్వైజర్ సిబ్బంది గృహ సందర్శన ద్వారా సర్వేను నిర్వహించాలన్నారు.

ప్రతి జ్వరం కేసును డెంగ్యూ అనుమానిత కేసుగా భావించి ఆర్డిటి టెస్టులు చేయాలన్నారు. డెంగ్యూ వ్యాధికి లక్షణాలకు అనుగుణంగా చికిత్స అందించాలని కోరారు. ఆర్డిటి ద్వారా డెంగ్యూ అనుమానిత కేసులను డెంగీ నిర్ధారణ కోసం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేసి ఎలిసా టెస్ట్ ద్వారా డెంగీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించేలా చూడాలన్నారు. మలేరియా సబ్ యూనిట్ అధికారులు నోడల్ సూపర్వైజర్లు వారి వారి పిహెచ్‌సి, సెక్టార్ పరిధిలో డెంగీ నిర్ధారణ కేసులు వచ్చిన వెంటనే 50 ఇళ్లలోపు స్ప్రే నిర్వహించాలని, 100 గృహాల వరకు యాంటీ లార్వెల్ మెజర్స్ నిర్వహించాలని కోరారు. ఫ్రైడే డ్రైడ్ కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహించాలని, వైద్య సిబ్బందితోపాటు ప్రజలంతా భాగస్వాములు అయ్యేలా చూడాలని అన్నారు. ప్రతి గృహం వద్ద నీటి నిల్వలను తొలగించి ప్రజలను చైతన్యవంతం చేయాలని సూచించారు. మలేరియా సబ్ యూనిట్ అధికారులు వారి పరిధిలో నూతనంగా డెంగ్యూ కేసు నమోదు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని యాంటీ లార్వల్ మెజర్స్ పకడ్బందీగా నిర్వహించాలని డెంగ్యూ నియంత్రణలో ఎవరు నిర్లక్ష్యం చేయరాదని సిబ్బందిని హెచ్చరించారు. ముఖ్యంగా డెంగ్యూ వ్యాధి నియంత్రణలో ప్రైవేట్ ఆసుపత్రులన్నీ ప్రభుత్వానికి సహకరిస్తూ వారి రిపోర్టులను తగిన సమయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయానికి చేరవేయాలని సూచించారు. జిల్లా లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా నమోదవుతున్న డెంగి కేసుల వివరాలు ఆధారంగా సమీక్షించారు. ల్యాబ్ టెక్నీషియన్లు అందరూ డెంగీ పరీక్షలను సకాలంలో నిర్వహించి డెంగ్యూ కేసు సంబంధించిన ఏరియా వైద్య సిబ్బందికి తెలియజేయాలన్నారు. బ్రీడింగ్ చెక్కర్స్ ప్రతిరోజు నిర్వహించినప్పుడే మలేరియా, డెంగీ సంబంధిత దోమల లార్వాలను నియంత్రించవచ్చని తెలియజేశారు. నిజామాబాద్ పట్టణ ఆరోగ్య కేంద్రాల పరిధిలో డెంగ్యూ కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నందు వల్ల పట్టణ ప్రాంతంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మారుమూల గిరిజన తండాల్లో డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా చూడాలని కోరారు. సీజనల్ వ్యాధుల నియంత్రణలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కీటక జనతా వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ మాట్లాడుతూ డెంగీ నిర్ధారణ అయిన 24 గంటల్లో స్ప్రే యాంటీ లార్వెల్ మెజర్స్ నిర్వహించాలన్నారు. దోమలు పుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని కోరారు. జిల్లా ఉప వైద్యాధికారిని నిజామాబాద్ డివిజన్ డాక్టర్ అంజన, డిస్టిక్ ఎపిడమాలజిస్ట్ డాక్టర్ వెంకటేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ రాజశ్రీ

బెస్ట్ ఎడ్యుకేటర్ ఆవార్డును అందుకున్న కరస్పాండెంట్ విక్రాంత్



నవతెలంగాణ-డిచ్‌పల్లి

అలిండియా ప్రైవేటు స్కూల్ అసోసియేషన్, డిజిటల్ స్టూడెంట్ ఇన్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం బెస్ట్ ఎడ్యుకేటర్ ఆవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండల కేంద్రంలోని ఘన్పూర్ శివారులో ఉన్న వందేమాతరం హైస్కూల్ కరస్పాండెంట్ విక్రాంత్ కు ఆలిండియా ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ డైరెక్టర్ శిజు, ట్రాస్మా రాష్ట్ర అధ్యక్షులు శేఖర్‌రావు, చీఫ్ అడ్వయిజర్ జయసింహాగౌడ్ బెస్ట్ ఎడ్యుకేటర్‌ఆవార్డును అందించారు. అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ విక్రాంత్ ధన్యావాదాలు తెలిపారు.

నీలకంఠేశ్వరాలయంలో మహా అన్నదానం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

గణపతి నవరాత్రుల సందర్భంగా నీల కంటేశ్వర్ ఆలయంలో ఏర్పాటు చేసిన పూజ, అన్నదానం కార్యక్రమనికి ముఖ్యఅతిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, బీజేపీ నాయకులు ఆనంద్, పవన్ ముందడ, కార్తీక్, హరీష్, శేఖర్, భక్తులు పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాల తనిఖీ

నవతెలంగాణ-ముప్కాల్

మండల అభివృద్ధి అధికారి మహ్మద్ ముజఫరొద్దీన్ శనివారం కేజీబీవీ ముప్కాల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల వసతులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలను పెడుతుండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల హాజరు పట్టిక పరిశీలించారు. ఆయన వెంట డిప్యూటి తహశీల్దార్ పి.శ్రీకాంత్, ఎంపీవో మహమ్మద్ గౌస్, ముప్కాల్, రెంజర్ల ఉన్నత పాఠశాలాల ప్రధానోపాధ్యాయులు యం.గంగారాం, జె.రవి కుమార్, ప్రిన్సిపాల్ వినోద ఉన్నారు..


మాట్లాడుతున్న ఎంపీడీవో

బాధిత కుటుంబాలను పరామర్శించిన సునీల్ రెడ్డి

నవతెలంగాణ-ముప్కాల్

బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి శనివారం మండలంలోని రెంజర్ల గ్రామంలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. రెంజర్ల గ్రామానికి చెందిన రాజన్న ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న సునీల్ కుమార్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. అదేవిధంగా మచ్చర్ల లింగన్న అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబ సభ్యులను సైతం పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం కొత్తపల్లి గ్రామానికి చెందిన బద్దం గణపతి రెడ్డి కుమారుడు బద్దం శేఖర్ రెడ్డి అనారోగ్యంతో మూడు రోజుల క్రితం మృతి చెందారు. వారి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అశోక్‌కు జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రద్ధాంజలి

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా మెండొర మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త అకాల మరణం చెందిన గాండ్ల అశోక్‌కు జిల్లా కాంగ్రెస్ పార్టీ శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రద్ధాంజలి ఘటించారు. పార్టీ ఉన్నతి కొరకు నిరంతరం శ్రమించిన గాండ్ల అశోక్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని నష్టం అని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి తెలిపారు.

ఏచూరి ఆశయ సాధనే ఘనమైన నివాళి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్

నవతెలంగాణ-కంఠేశ్వర్

సిఐటియు ఆధ్వర్యంలో సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభ మాక్లూర్ మండలంలో ఘనంగా నిర్వహించారు. శనివారం మొదట సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళర్పించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి విగ్నేష్, బేవరేజ్ హమాలి రమేష్, శ్రీనివాస్ పుష్ప మాలలతో నివాళ్లు అర్పించారు. అనంతరం నూర్జహాన్ మాట్లాడుతూ.. సమకాలీన భారత రాజకీయాల్లో సీతారాం ఏచూరి పాత్ర తిరుగులేనిదని ఆయన మరణం ఈ దేశ మూల వాసులకు, కార్మికవర్గానికి తీరని నష్టమని ప్రజా క్షేత్రంలో గాని పార్లమెంటరీ రాజకీయాల్లో తనదైన ముద్రవేశారని అన్నారు. తన రాజకీయ జీవితం 1974లో విద్యార్థి రాజకీయలతో మొదలై కేంద్రకమిటీ సభ్యునిగా, పొలిట్ బ్యూరో సభ్యునిగా, జాతీయ కార్యదర్శిగా 50 సంవత్సరాల సుదీర్ఘకాలంలో తనదైన ముద్రవేశారని ఆమె అన్నారు. జాతీయ అంతర్జాతీయ విషయాలను మేధావుల నుంచి సాధారణ ప్రజానీకానికి అర్థమయ్యేటట్లు చెప్పడం ఏచూరిగారికే చెల్లిందని ఆయన బాటలో ఎర్రజండా నీడలో నడిచి శ్రామిక వర్గపోరాటాలే ఆయనకిచ్చే నిజమైన నివాళి అని ఆమె అన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్ రమేష్ సాయిలు, గంగాధర్, విజయ్, కనుకయ్య, మల్లయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కి నిజామాబాద్ నగరంలో 11వ డివిజన్ నాగారం గోశాల వద్ద ఘన నివాళులు శనివారం అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు సుజాత మాట్లాడుతూ.. సీతారాం ఏచూరి మరణం సిపిఎం పార్టీకి, దేశానికి తీరని లోటని అన్నారు. ప్రజా గొంతు గా ఉన్నటు మేధావి సీతారాం ఏచూరి లాంటి మేధావిని సిపిఎం పార్టీ కోల్పోయిందన్నారు. ఆయన ఆశయం కోసం పోరాటం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ సభ్యులు రజియా శ్రీదేవి జ్యోతి పద్మ, సోని, ఫిరంగి బాయి, రేఖ అమృత తదితరులు పాల్గొన్నారు.

కంఠేశ్వర్ :ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కమ్యూనిస్టు అధినేత సీతారాం ఏచూరి కి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు కటారి రాములు మాట్లాడుతూ.. ఏచూరి జీవితమంతా ప్రజా పోరాటాలకు అంకితం చేశారన్నారు. కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రస్తావిస్తూ పరిష్కారం కోసం ప్రభుత్వాలతో పోరాటం చేసి పరిష్కరించిన గొప్ప నాయకుడని అన్నారు. జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో స్టూడెంట్స్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా అనేకసార్లు గెలిచి అప్పటి వైస్ ఛాన్సలర్ ఇందిరాగాంధీని తన పదవికి రాజీనామా చేయించిన నాయకుడు సీతారాం ఏచూరి అని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని అన్నారు. ఆయన పోరాట పటిమను మనం అందరూ ఆదర్శంగా తీసుకోవాలనీ అన్నారు. కార్యక్రమంలో నాయకులు నల్వాల నరసయ్య, పండరి, రాజు, వీరన్న తదితర నాయకులు పాల్గొన్నారు.

నవీపేట్: కామ్రేడ్ సీతారం ఆశయాలు, ఆదర్శాలను పోరాటాలు చేసి సాధించుకోవడమే ఆయనకు నిజమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్ గౌడ్, సిపిఎం మండల కార్యదర్శి నాయక్ వాడి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శనివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయవేత్త, ఆర్థికవేత్త, మార్క్సిస్టు సిద్ధాంతాల రూపకర్తగానే కాకుండా పోరాట రూపాలను వ్యూహాత్మకంగా నిర్వహించే మహా నాయకుడు సీతారాం ఏచూరి అని అన్నారు. కార్యక్రమంలో బోధన్ ఏరియా కార్యదర్శి వేషాల గంగాధర్, రైతు సంఘం నాయకులు దేవేందర్ సింగ్, రామ్ సింగ్, సిఐటియు నాయకులు మేకల ఆంజనేయులు, సావిత్రి, పోగుల వసంత్ మరియు పార్టీ సభ్యులు పాల్గొన్నారు.


నివాళ్లు అర్పిస్తున్న నూర్జహాన్, కార్మికులు



11వ డివిజన్‌లో నివాళ్లు అర్పిస్తున్న నాయకులు, కార్యకర్తలు


నివాళ్లు అర్పిస్తున్న ఆటోయూనియన్ నాయకులు


నవీపేట్‌లో..

పండగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

సర్కిల్ ఇన్స్పెక్టర్ కే మల్లేష్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ప్రతి పండగను శాంతియుతంగా ప్రశాంతంగా అనంత ఉత్సవాలతో సంతోషంగా జరుపుకోవాలని డిచ్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. మల్లేష్ అన్నారు. శనివారం డిచ్‌పల్లి సర్కిల్ కార్యాలయంలో ఎస్‌హెచ్‌ఓ మహమ్మద్ షరీఫ్‌తో కలిసి మస్జిద్ కమిటీ ముస్లిం మత పెద్దలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సోమవారం 16న మిలాద్- ఉన్- నబి పండగను ప్రశాంతంగా జరుపుకోవాలని, అదే రోజు కొన్ని గ్రామాల్లో వినాయక నిమజ్జనాలు ఉన్నాయని, ప్రశాంత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని అన్నారు. ఈ విషయంలో పోలీసులకు సహకరించాలని సూచించారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఈద్ మిలద్ -ఉన్-నబీని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఘన్‌పూర్ జామ మస్జిద్ నుండి డిచ్పల్లి, రైల్వే స్టేషన్, బర్దిపూర్, ధర్మారం, నడిపల్లి లో ర్యాలీలు నిర్వహిస్తామని మత పెద్దలు వివరించారు. సమావేశంలో మజీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బెస్ట్ ఎడ్యుకేటర్ అవార్డ్స్ అందుకున్న స్కూల్ అసోసియేషన్ ప్రతినిధులు

నవతెలంగాణ-ఆర్మూర్

ఆల్ ఇండియా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్, డిజిటల్ శాటిలైట్ స్కూల్ ఆధ్వర్యంలో బెస్ట్ ఎడ్యూకేటర్ అవార్డును శనివారం హైదరాబాద్ శుభం సెలబ్రేషన్ యందు నిర్వహించారు. పట్టణం నుండి కాంతి గంగారెడ్డి, మానస గంగారెడ్డి, భరత్ చంద్ర మల్లయ్య, విద్య గోపి కృష్ణ, ప్రగతి పట్వారీ ఎన్నికై అవార్డును పొందారు. వీరికి శీజు అగస్త్యన్, యాదగిరి శేఖర్ రావు, జయసింహ అవార్డులను అందజేశారు.

పూర్వ ఛాత్రోపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి విజయలక్ష్మి గార్డెన్స్ లో శనివారం పూర్వ ఛాత్రోపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 1987- 88 సంవత్సరంలో జిల్లా డైట్ కళాశాలలో టిటిసి పూర్తి చేసిన బ్యాచ్ మిత్రులు ఒక కమిటీగా ఏర్పడ్డారు. కన్వీనర్ గా పుష్పాకర్ రావు, కో కన్వీనర్స్ శ్రీనివాస్ రెడ్డి, సుజాత, ఇందిర, అశోక్, వినయ్ కుమార్ ఆధ్వర్యంలో వివిధ స్థాయిల్లో వివిధ రంగాలలో స్థిరపడిన క్లాస్మేట్స్ ప్రభుత్వ ఉపాధ్యాయులుగా రిటైర్మెంట్ అయిన వారు కొందరు, విధి నిర్వహణలో కొనసాగుతున్నవారు ఈ కార్యక్రమంలో 37 సంవత్సరాల తర్వాత కలుసుకున్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కరణ్ మోహన్ రెడ్డి రిటైర్డ్ ప్రిన్సిపాల్, మల్లారెడ్డి రిటైర్డ్ లెక్చరర్,చంద్ర ప్రకాష్ రెడ్డి రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్, బి.ఆర్ జగదీశ్వర్ గౌడ్-రిటైర్డ్ ప్రొఫెసర్ ఎస్సై ఈటి హైదరాబాద్, శంకర్ రిటైర్డ్ క్రాఫ్ట్ ఇన్స్పక్టర్ నిజామాబాద్, విశిష్ట అతిథులుగా అశోక్ డీఈవో ఆసిఫాబాద్, నాగలక్ష్మి అసిస్టెంట్ డైరెక్టర్ డీఈఓ ఆఫీస్ నిజామాబాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరణ్ మోహన్ రెడ్డి, మల్లారెడ్డి, జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...అప్పటి గురుభక్తి, క్రమ శిక్షణ, వినయ విధేయతలు చాలా గొప్పవన్నారు. గురువులు పూర్వ ఛాత్రోపాధ్యాయులను పరిచయం చేసుకొని, ఆనాటి జ్ఞాపకాలు, గత స్మృతులను నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు వీడ్కోలు

నవతెలంగాణ-నిజాంసాగర్

మండలంలోని ఆదర్శ పాఠశాలలోని ప్రిన్సిపాల్‌తో సహా 12 మంది రెగ్యులర్ ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లారు. వారికి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. 13 మంది ఉపాధ్యాయులు 2013 ఆదర్శ పాఠశాల నిజాంసాగర్‌లో ప్రారంభమైనప్పటి నుంచి ఇదే పాఠశాలలో పనిచేస్తూ ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దారు. విద్యార్థుల కృషికి వారి వంతు పాత్ర వెలకట్టలేనిది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రకళ మాట్లాడుతూ.. 2013 నుంచి పాఠశాలలో విద్యార్థులకు విద్యను బోధించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ఆమె ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.


వీడ్కోలులో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

అధ్యాపకుల భర్తీకోసం 17న డెమో క్లాస్

- గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో గల ఖాళీగా ఉన్న పార్ట్ టైం అధ్యాపకుల భర్తీ కోసం అభ్యర్థులకు డెమో క్లాసులను ఈ నెల 17న నిర్వహించనున్నట్టు ఎల్లారెడ్డి గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ డెమోలో ప్రతిభ కలిగిన వారిని గుర్తించి వారి ప్రతిభ ఆధారంగా నియామకం చేపడతామని పేర్కొన్నారు. ఫిజిక్స్ జూనియర్ లెక్చరర్, ఫిజికల్ సైన్స్ (పీజీటీ), ఇంగ్లీష్(పీజీటీ), ఫిజికల్ సైన్స్ (టీజీటీ), గణితం(టీజీటీ) పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 17న మంగళవారం ఉదయం 10 గంటలకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని గురుకుల పాఠశాలకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

పేరుకే ప్రాథమిక ఆరోగ్యకేంద్రం

- ఆయుష్ వైద్యునితోనే వైద్య సేవలు
- ఆస్పత్రిలో జరగని ప్రసవాలు
- ఆసుపత్రిలో వైద్య సిబ్బంది కొరత
- శిథిలావస్థకు చేరిన పీహెచ్‌సీ

నవతెలంగాణ-బోధన్

సాలూర మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఒకప్పుడు వైద్య సేవలందించడంలో ఉత్తమ పనితీరుతో జిల్లాలో మంచి పేరు పొందింది. కానీ ప్రస్తుతం వైద్య సిబ్బంది, వైద్యుల కొరతతో అల్లాడుతోంది. 24 గంటల పాటు వైద్య సేవలందించే ఈ ఆసుపత్రిలో ఇద్దరు వైద్యులు ఉండాలి. కానీ ప్రస్తుతం ఆయూష్ వైద్యులతో నెట్టుకొస్తూ రోగులకు ఓపీ సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలే కాలం కావడంతో ప్రతి రోజు 80-90 ఓపీ నమోదు అవుతుందని ఇంచార్జి వైద్యులు డా.జయప్రకాశ్ తెలిపారు. ఆసుపత్రిలో సరైన వైద్య సిబ్బంది లేక రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందడం లేదని విమర్శలు వస్తున్నాయి. గతంలో ఇక్కడ పనిచేసిన వైద్య సిబ్బంది కాని వైద్యులు కాని వారికి అప్పగించిన నిబంధనల ప్రకారం పనిచేసి రోగుల మన్ననలు పొందారు. కానీ ప్రస్తుతం వైద్య సిబ్బంది కొరతతో రోగులు ఇబ్బందులుపడే పరిస్థితులు తలెత్తాయి.

ఆగిన ప్రసవాలు..

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో తప్పనిసరిగా ప్రసవాలు జరగాలి. అధికారులు నిర్దేశించిన వాటి ప్రకారం చేయాలి. కానీ ఈ ఆసుపత్రిలో గత రెండు నెలల నుంచి ఎలాంటి ప్రసవాలు జరగడం లేదని సమాచారం. గతంలో ఇక్కడ పనిచేసిన వైద్యులు ఎప్పటికప్పుడు ఆసుపత్రిలోనే ప్రసవాలు జరిగేలా చర్యలు చేపట్టారు. వారు బదిలీపై వెళ్లడంతో ఎలాంటి ప్రసవాలు జరగడం లేదు. దాంతో గర్భిణీలు ప్రసవాల కోసం బోధన్ ఆసుపత్రికి వెళ్లవలసి వస్తుంది. గత వారం క్రితం ఓ గర్భిణీని అంబులెన్స్‌లో బోధన్ ఆసుపత్రికి తరలించగా ఆమె అంబులెన్స్‌లోనే ప్రసవించింది. అదే ఇక్కడ పీహెచ్‌సీలో ప్రసవమైతే ఆమె కుటుంబీకులకు అందుబాటులో ఉండేది. ఈ పీహెచ్‌సీలో ఒకే ఒక్క సూపర్‌వైజర్ అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తు న్నారు. మిగిలిన ముగ్గురిని డిప్యూటేషన్‌పై పంపినట్లు సమాచారం. దాంతో ఉన్న ఒక సూపర్‌వైజర్ అన్ని పనులు పర్యవేక్షించడానికి ఇబ్బందులు పడుతున్నారు. అలాగే నెలల తరబడి ఓకే స్టాఫ్‌నర్సు విధులు నిర్వహించారు. గత రెండు రోజుల క్రితం మరో ఏఎన్ఎం విధులలో చేరింది. అయినా కూడా సరిపడా వైద్య సిబ్బంది లేక రోగులకు సరైన వైద్య సేవలందడం లేదని రోగులు ఆరోపిస్తున్నారు. అలాగే ఆసుపత్రి పనితీరులో సైతం జిల్లాలో వెనుకబడి ఉన్నట్లు సమాచారం. పీహెచ్‌సీ పరిధిలో పనిచేసే వైద్య సిబ్బంది ఎక్కడ ఏ పనులు చేస్తున్నారో తెలవకుండా పోయింది. వీరి విధులను పర్యవేక్షిం చడానికి తగినంత మంది సూపర్‌వైజర్లు లేకపో వడంతో డ్రైడే ఫ్రైడే, ఫీవర్ సర్వే సక్రమంగా చేయడం లేదని ఆరోపణలు వస్తున్నా యి. కావున జిల్లా కలెక్టర్ స్పందించి తక్షణమే సాలూర పీహెచ్‌సీకి వైద్యులను నియమించి రోగులకు నాణ్యమైన వైద్య సేవలందేలా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



సాలూరాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

శిథిలావస్థకు చేరిన పీహెచ్‌సీ భవనం..

సాలూర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శిథిలావస్థకు చేరడంతో సీలింగ్ పైకప్పు పెచ్చులు పడేలా మారింది. గత కొన్నేళ్ల క్రితం మరమ్మతులు చేపట్టిన భారీ వర్షాల కారణంగా గోడలు నీటి తెమ్మని తడిసిపోయి బలహీనంగా మారాయని పలువురు పేర్కొన్నారు. దాంతో ఆసుపత్రిలో పీఓపీ చేసిన సీలింగ్ గత పది రోజుల క్రితం పూర్తిగా పడిపోయాయి. ఆ సమయంలో రోగులు లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. అలాగే మిగిలిన గదులలో కూడా పెచ్చులు పడే పరిస్థితి ఉంది. కావున భవనం నాణ్యతను పరిశీలించి మరమ్మతులు కాని, నూతన భవన నిర్మాణం చేయడానికి అధికారులు చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

రోగుల ప్రాణాలకు గ్యారెంటీ ఏదీ..?



సాలూర పీహెచ్‌సీ బిల్డింగ్ ఇప్పటికే శిథిలావస్థకు చేరింది. దాంతో దవాఖానాకు వచ్చే రోగుల ప్రాణాలకు గ్యారెంటీ లేకుండా పోయింది. ఇది ఇలా ఉంటే డాక్టర్లు లేరు. దాంతో దవాఖానాలో అన్ని సమస్యలే కనపడుతున్నాయి. తక్షణమే సాలూర దవాఖానాకు డాక్టర్లను నియమించాలి.

\- బొర్ర గంగారాం, సాలూర.

రోగులకు సక్రమంగా వైద్యం అందడం లేదు



గతంలో సాలూర దవాఖానా పనితీరులో ఎంతో మంచి పేరు తెచ్చుకుంది. కానీ ఇప్పుడు ఎంబీబీఎస్ డాక్టర్లు లేక డెలివరీ చేయడం లేదు. అన్ని రోగాలకు వైద్యం అందడం లేదు. ఏదో నామ్ కే వాస్తేగా దవాఖానా తయారయింది. డెలివరీల కోసం బోధన్ పోయే పరిస్థితి ఏర్పడింది. ఏఎన్ఎంలు, స్టాఫ్‌నర్సులు, సూపర్‌వైజర్‌లు సరిపడా లేరు. దాంతో ఆసుపత్రిలో ఏం జరుగుతుందో మాకు తెలియడం లేదు. కలెక్టర్ సాబ్ మీరు స్పందించి ఈ దవాఖానాకు వెంటనే డాక్టర్లను, సూపర్ వైజర్లను నియమించాలి.

\- పాండు, సాలూరా

వ్యవసాయ సలహాదారుడిని కలిసిన బోధన్ ఎమ్మెల్యే


పోచారం శ్రీనివాస్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఎడపల్లి/వర్ని

తెలంగాణ వ్యవసాయ ముఖ్య సలహాదారులుగా నియామకమైన బాన్సువాడ నియోజకవర్గం శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్‌రెడ్డిని బోధన్ నియోజకవర్గ శాసనసభ్యులు పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి బోకేను అందజేశారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్‌లో శనివారం ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనను బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రైతుల సాధక బాధకాలు శ్రీనివాస్‌రెడ్డికి తెలుసు కాబట్టి అది గ్రహించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రభుత్వ సలహాదారునిగా నియమించారని వివరించారు. ఆయన ప్రమాణ స్వీకారానికి బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట నిజామాబాద్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బిల్లా రామ్మోహన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులున్నారు.

పోచారం శ్రీనివాస్‌రెడ్డికి పలువురి శుభాకాంక్షలు..

వర్ని : తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులుగా నియమితులైన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు కాంగ్రెస్ ఉమ్మడి మండల నాయకులు పుష్పగుచ్ఛలు అందించి, శాలువా కప్పి సన్మానం చేశారు. వర్ని మండల మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెలగపూడి గోపాల్ శనివారం వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

- ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

నవతెలంగాణ-మద్నూర్

ఈనెల 17న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలనుసారంగా ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు.

గణేష్ మండపాల వద్ద అన్నదానం


భిక్కనూర్ : వినాయక మండపం సభ్యులతో ఎస్ఐ

నవతెలంగాణ-సదాశివనగర్/భిక్కనూర్

మండలంలోని పలు గ్రామాల్లో గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్‌లకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డిలో రైతు సంఘం, బద్ది పోచమ్మ గణేష్, సదాశివనగర్ పద్మాజీవాడి గ్రామాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గణేష్ మండపాల సభ్యులు పాల్గొన్నారు.

భిక్కనూర్ : భిక్కనూర్ పట్టణ కేంద్రంలోని హిందూ దళ్ వినాయక మండపం వద్ద శనివారం అన్నదాన కార్యక్రమాన్ని సంఘం సభ్యులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఎస్సై సాయికుమార్ పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యువత ఎలాంటి గొడవలు జరగకుండా పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హిందూ దళ్ సభ్యులు పాల్గొన్నారు.

అప్పులు తీర్చేందుకు దొంగతనం

- మేనత్త గొలుసు చోరీ చేసిన వ్యక్తి
- చైన్ స్నాచింగ్ కేసులో ఇద్దరి అరెస్ట్

నవతెలంగాణ-కామారెడ్డి

మాచారెడ్డి మండలంలో చైన్ స్నాచింగ్ కేసులో ఇద్దరు అరెస్ట్ చేసి కోర్టుకు పంపినట్లు మాచారెడ్డి ఎస్సై అనిల్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. 02.09.2024 న గజనాయక్ తండాకు చెందిన పందిరి రాజవ్వ చైన్ స్నాచింగ్ కేసులో నేరస్తులైన మ్యడం సంతోష్, గడి ముందటి మానసను శుక్రవారం వాహనాలను తనిఖీ చేస్తుండగా వారు అనుమానస్పదంగా కనిపించడంతో పట్టుకొని అరెస్టు చేశారు. వారిని విచారించగా.. వారు వరసకు మేనత్త అయిన పందిరి రాజవ్వ గొలుసును దొంగతనం చేసినట్లు అంగీకరించారు. దీంతో వారిని అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరు పరిచి జైలుకు పంపించారు. ఈ నేరానికి పాల్పడిన సంతోష్, మానస అనే వ్యక్తులకు అప్పులు ఎక్కువైనందున ఎలాగైనా అప్పులు తీర్చాలని సంతోష్‌కు వరుసకు మేనత్తయిన రాజవ్వ మెడలో నుండి చైన్ దొంగిలించి అప్పులు తీర్చాలని సంతోష్, మానస ప్లాన్ చేశారు. చైన్‌ను దొంగిలించుకుని వెళ్లి శుక్రవారం ఆ చైన్‌ను అమ్ముకుందామని బైక్‌పైన వెళుతుండగా పోలీసులు పట్టుకున్నారు.



వివరాలు వెల్లడిస్తున్న ఎస్ఐ

గణేశ్ మండపంలో కుంకుమార్చన


కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

నవతెలంగాణ-నిజామాబాద్

నగరంలోని గాజులపేట్‌లో గల జై శ్రీరాంయూత్ గణేశ్ మండలి ఆధ్వర్యంలో శనివారం మండపం వద్ద మహిళలు కుంకుమార్చన నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని ప్రత్యక పూజలు చేసినట్టు యూత్ అధ్యక్షులు బైర శైలేంధర్ తెలిపారు. సోమవారం మహాఅన్నప్రసాద కార్యక్రమం ఉందని తెలిపారు. కార్యక్రమంలో నిర్వహకులు బైర నరేశ్, ధర్మశాల రాజు, విక్రమ్ జాదవ్, బైర సుమన్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

మోడెగాంలో గణేష్ నిమజ్జనం


వినాయక శోభాయాత్రలో పాల్గొన్న యువకులు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని మోడెగాం గ్రామంలో గణేష్ నిమజ్జనం శనివారం చేశారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భక్తి శ్రద్ధలతో బ్యాండ్ మేళాలతో గణేష్‌ల శోభయాత్ర నిర్వహించారు. అనంతరం గ్రామ సమీపంలోని చెరువులో గణేష్‌లను నిమజ్జనం చేశారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా పోలీసులు పర్యవేక్షించారు.

చట్టాలపై అవగాహన

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో న్యాక్‌సెంటర్ ద్వారా ఉచిత స్వయం ఉపాధి శిక్షణ పొందుతున్న యువతీ యువకులకు వివిధ చట్టాలపైన అవగాహన కార్యక్రమాన్ని సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం పాల్గొని సమాచార హక్కు చట్టం 2005 దరఖాస్తు విధానం వివరించారు. పేదవాడికి ఇదొక వజ్రాయుధం లాంటిదని తెలిపారు. ఈ చట్టం ద్వారా ప్రభుత్వ కార్యాలయంలో జరిగే అవినీతిని బట్టబయలు చేయొచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఏసికె సెంటర్ ఇన్చార్జ్ భానుప్రకాష్, సహ చట్టం పరిరక్షణ కమిటీ మహిళా కార్యదర్శి ఎస్.జమున, పట్టణ కార్యదర్శి శ్రీనివాస్, ఉచిత శిక్షణ పొందుతున్న యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన కరెంటు అందించేందుకు కంట్రోల్ బోర్డు ఏర్పాటు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని 47వ వార్డులోని ఫారెస్ట్ ఆఫీస్ రోడ్‌లో 11 కేవీ కరెంట్ లైన్ మరమ్మతులో భాగంగా నాణ్యమైన కరెంట్ సరఫరా చేయడానికి నూతనంగా 9 మీటర్ల పోల్‌వేసి కరెంట్ ఏబి స్విచ్ కంట్రోల్ బోర్డు ఏర్పాటు చేసినట్టు 47 వార్డ్ కౌన్సిలర్ గెరిగంటి స్వప్న లక్ష్మినారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాణ్యమైన విద్యుత్ అందక వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ ఏఈ శశిధర్, జేఎల్ఎం నవీన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనంలో జాగ్రత్తలు తీసుకోవాలి

- జిల్లా ఎస్పీ సింధు శర్మ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

వినాయక నిమజ్జనం సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సింధు శర్మ అన్నారు. శనివారం ఎల్లారెడ్డి మండల పరిధిలోని వినాయక నిమజ్జనం జరిగే పెద్ద చెరువును కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ శనివారం తనిఖీ చేశారు. నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లు, చుట్టూ ఉన్న రక్షణ చర్యలు పరిశీలించారు. నిమజ్జనం సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. పూర్తిస్థాయి నీటిమట్టం నిండి ఉన్నందున చిన్నపిల్లలు నీటిలో దిగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి డి.ఎస్.పి శ్రీనివాసులు, సిఐ రవీందర్ నాయక్, ఎస్ఐ మహేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ

పనులు త్వరగా పూర్తిచేయాలి

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల రాకాసీపేట్ (జేసీ) హైస్కూల్‌లో అర్థాంతరంగా నిలిచిపోయిన మరుగుదొడ్ల పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని మున్సిపల్ ఏఈ శ్రీనివాస్ కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. శనివారం ఆయన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు అర్థాంతరంగా నిలిచిపోయిన మరుగుదొడ్ల పనులను పరిశీలించారు. తక్షణమే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని, వాటిపై వాటర్ ట్యాంకులను బిగించాలని సూచించారు. అలాగే శిథిలావస్థలో ఉన్న పాత మరుగుదొడ్లను మరమ్మతులు చేసి వినియోగంలో ఉండేలా చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. గతంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా మరుగుదొడ్ల పనులు ప్రారంభమై నిధుల లేమితో అర్థాంతరంగా నిలిచిపోయాయి. దాంతో హెచ్ఎం బాలచంద్రం, ఉపాధ్యాయులు ఈ విషయం ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో తిరిగి కలెక్టర్ పనులు ప్రారంభించడానికి అనుమతిలిచ్చారు. దాంతో శనివారం ఏఈ శ్రీనివాస్ పాఠశాలను సందర్శించి పనులు ప్రారంభించడానికి చర్యలు చేపట్టారు. ఆయన వెంట ఉపాధ్యాయులు కృష్ణ, నగేష్‌బాబు ఉన్నారు.


అర్థాంతరంగా నిలిచిన పనులను పరిశీలిస్తున్న ఏఈ శ్రీనివాస్

నాణ్యమైన భోజనాన్ని అందించాలి

నవతెలంగాణ-ఎడపల్లి

సాంఘిక సంక్షేమ వసతి గృహంలో చదువుకుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు వారి పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎడపల్లి తహసీల్దార్ ధన్వాల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహాన్ని తహసీల్దార్ ధన్వాల్ సందర్శించారు. వసతి గృహంలో ఉన్న మూత్రశాలలను, మరుగుదొడ్లను పరిశీలించారు. అలాగే వంట గదిలో ఉన్న నిత్యవసరాల సరుకులను పరిశీలించారు. విద్యార్థులు భోజనం చేసే డైనింగ్ హాల్‌ను పరిశీలించారు. వసతి గృహంలో ఎలాంటి సమస్యలు ఉన్నా.. తమ దృష్టికి తీసుకురావాలని హాస్టల్ వార్డెన్ నర్సింలును ఆదేశించారు. వసతి గృహంలో ఎంతమంది విద్యార్థులు నమోదయ్యారో వార్డెన్‌ను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం కంటే ఈ విద్యా సంవత్సరంలో బాలల సంఖ్య పెరిగిందని ఆయన తహసీల్దార్‌కు వివరించారు. ప్రస్తుతం 73 మంది విద్యార్థులు నమోదు అయినట్లు ఆయన తెలిపారు. మెను ప్రకారం బాలురకు భోజనాన్ని అందిస్తున్నట్లు వార్డెన్ నర్సింలు తెలిపారు. వసతి గృహంలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలను నిర్వహించాలని అన్నారు. వర్షాకాలం దృష్ట్యా వసతి గృహాల్లో గదులన్నీ ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.


వసతిగృహాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

గంగమ్మ బ్రిడ్జి పనులు పరిశీలన

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని రామారెడ్డి గంగమ్మ బ్రిడ్జి పనులను జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంతోపాటు ఇతర జిల్లాల నుంచి కామారెడ్డి జిల్లా కేంద్రానికి ప్రజలు ప్రయాణిస్తూ ఉంటారని, బ్రిడ్జిని కాంట్రాక్టర్‌తో త్వరగా పూర్తి చేయించాలని ఎమ్మెల్యే మదన్మోహన్‌రావును కోరగా.. త్వరగా పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కాంట్రాక్టర్‌కు పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించినట్లు మోహన్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు లక్ష్మాగౌడ్, నాయకులు నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నర్సింగ్ రావు, గణేష్, రఫిక్ తదితరులున్నారు.


పనులు పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు